నవతెలంగాణ
నిజామాబాద్-కామారెడ్డి
1
శుక్రవారం 03 ఫిబ్రవరి 2023

పల్లె ప్రగతిని పరిశీలించిన ట్రెయినీ కలెక్టర్



నవతెలంగాణ-సదాశివనగర్

మండల కేంద్రంలో పల్లె ప్రగతి పనులను ట్రెయినీ కలెక్టర్ శివేంద్ర ప్రతాప్ గురువారం పరిశీలించారు. క్రిమిటోరియం, కంపోస్ట్ షెడ్, అంగన్వాడీ కేంద్రం ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజన పథకం, చెరువు కట్టపై ఈతవనం, అవెన్యూ ప్లాంటేషన్ పరిశీలించారు. కార్యక్రమంలో ఇన్‌చార్జీ ఎంపీడీఓ సురేందర్‌రెడ్డి, సర్పంచ్ బద్దం శ్రీనివాస్‌రెడ్డి, వైస్ ఎంపీపీ శ్రీనివాస్‌రెడ్డి, ఎంపీటీసీ బీరన్న, ఏపీఓ మధు, పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్‌గౌడ్, టెక్నికల్ అసిస్టెంట్ సంతోష్ పాల్గొన్నారు.

బ్రుసెల్లోసిస్ టీకాలతో దూడలకు రక్షణ : వైఎస్ ఎంపీపీ



నవతెలంగాణ-పిట్లం

బ్రుసెల్లోసిస్ టీకాలతో దూడలకు రక్షణ ఉంటుందని వైస్ ఎంపీపీ లచ్చిరెడ్డి అన్నారు. గురువారం పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో మండలంలోని చిల్లర్గి, గోధమేగావ్ గ్రామంలో బ్రుసెల్లా నివారణ టీకాల కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. టీకా కార్యక్రమంలో భాగంగా 58 దూడలకు బ్రుసెల్లోసిస్ టీకాలను అందించినట్టు తెలిపారు. టీకాలతో భవిష్యత్తులో దూడలు ఈడ్చుకుపోకుండా, ఈనిన దూడలు మరణించకుండా ఉంటుందని వివరించారు. కార్యక్రమంలో పశు వైద్యాధికారి సంతోష్, సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

ఎల్లారెడ్డిలో హీటెక్కిన
మున్సిపల్ రాజకీయం

చైర్మెన్‌పై అవిశ్వాస తీర్మానం పెట్టే ఆలోచనలో కౌన్సిలర్లు

- ఎల్లారెడ్డి మున్సిపల్ చైర్మన్ పదవికి గండం..?
- గోవాటూర్‌తో తెరపైకి పంచాయితీ

ఎల్లారెడ్డి మున్సిపల్ చైర్మెన్ పదవి మున్నాళ్ల ముచ్చటనే కానుందా? అంటే.. అవుననే చెప్పకనే చెబుతున్నాయి ఎల్లారెడ్డిలో ప్రస్తుత రాజకీయ పరిణామాలు. గత కొంతకాలంగా మున్సిపల్ చైర్మెన్, వార్డు కౌన్సిలర్లకు అంతర్గత విభేదాలు ప్రస్తుతం బహిర్గతమయ్యాయి. అందుకు మెజారిటీ కౌన్సిలర్ సభ్యులు కలిసి గోవా టూర్ వెళ్లడంతో.. మున్సిపల్ చైర్మన్ పదవి ఉంటుందా? ఊడుతుందా? అన్న ప్రశ్నలు మొదలయ్యాయి. ఇదిలా ఉండగా.. గోవాటూర్‌లో ఉన్న కౌన్సిలర్లు ప్రస్తుత చైర్మెన్‌పై అవిశ్వాస తీర్మానం పెట్టే యోచనలో ఉన్నట్టు తెలుస్తోంది.

నవతెలంగాణ-ఎల్లారెడ్డి

కామారెడ్డి జిల్లా ఎల్లారెడ్డి మున్సిపాలిటీలో గత కొన్ని నెలల నుంచి చాపకింద నీరులా మున్సిపల్ చైర్మన్ కుడుముల సత్యనారాయణ తీరుపై అధికార బీఆర్ఎస్ పార్టీలో ఉన్న కౌన్సిలర్లు అసంతృప్తితో ఉన్నారు. 12 మంది కౌన్సిలర్లలో 9 మంది అధికార బీఆర్ఎస్ పార్టీ తరుపున గెలుపొందారు. ముగ్గురు కౌన్సిలర్లు కాంగ్రెస్ పార్టీ తరుపున గెలుపొందారు. మొట్టమొదటి సారిగా ఎల్లారెడ్డి పురపాలికలో గులాబీ జెండాను ఎగురవేశారు. మున్సిపల్ చైర్మన్ కుడుముల సత్యనారాయణ పదవి దక్కించుకొని పరిపాలన మొదలుపెట్టారు. కొన్ని రోజుల తర్వాత నిజామాబాద్ ఎమ్మెల్సీ ఎన్నికలు జరగడంతో ఉన్న ముగ్గురు కాంగ్రెస్ కౌన్సిలర్లు బీఆర్ఎస్ పార్టీలో చేరారు. అయినప్పటికీ గత కొద్దికాలం నుంచి పరిపాలన పరంగా విమర్శలు ఎదుర్కొంటూ



వస్తున్నారు. మున్సిపాలిటీలో మున్సిపల్ చైర్మన్ కుడుముల సత్యనారాయణ తీరుతో సభ్యుల్లో అసంతృప్తి వ్యక్తమవుతోంది. చైర్మన్‌ను మార్చాలని క్యాంప్ రాజకీయాలు ప్రారంభించారు. 12 మంది కౌన్సిలర్లలో ముగ్గురు కౌన్సిలర్లతో పాటు మరో నలుగురు కౌన్సిలర్ల భర్తలు గోవా తరలివెళ్లినట్టు సమాచారం. దీంతో ఎల్లారెడ్డి మున్సిపాలిటీ పంచాయితీ తెరపైకి రావడం బీఆర్ఎస్ రాజకీయాల్లో చర్చనీయాంశంగా మారింది. గోవాకు తరలిన కౌన్సిలర్‌లు అవిశ్వాసం పెట్టే ఆలోచనలో ఉన్నట్టు సమాచారం. కౌన్సిలర్లు తీరుపై బీఆర్ఎస్ పార్టీ అధిష్టానం ఏవిధంగా స్పందిస్తుందో వేచి చూడాలి.

కంటి చూపుతో ఎవరూ బాధపడొద్దు

- అందుకే రాష్ట్రంలో 15 వందల వైద్య బృందాలతో పరీక్షలు
- స్పీకర్ పోచారం శ్రీనివాస్‌రెడ్డి

నవతెలంగాణ-వర్ని

కంటి చూపు కష్టం ఎవ్వరికీ ఉండొద్దనే ఉద్దేశ్యంతోనే రాష్ట్ర ప్రభుత్వం కంటి వెలుగు కార్యక్రమం చేపట్టిందని, అందులో భాగంగా రాష్ట్రంలో 15 వందల వైద్య బృందాలతో పరీక్షలు చేయిస్తుందని స్పీకర్ పోచారం శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. గురువారం మండలంలోని ఎస్ఎన్‌పురం గ్రామ పంచాయతీలో కంటి వెలుగు కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా విచ్చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఉచితంగా పరీక్షలు నిర్వహించి. కంటి అద్దాలు, అందుకు సంబంధించిన మందులు సైతం అందిస్తారని తెలిపారు. వర్ని ఆసుపత్రికి కొత్త భవనం ఏర్పాటు చేయబోతున్నామని, అందుకు టెండర్ కూడా వేసినట్టు తెలిపారు. అనంతరం బడాపహాడ్‌లో నూతన బస్టాండ్‌ను రాష్ట్ర వక్ఫ్‌బోర్డు చైర్మన్ మసిఉల్లా రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు.



సందాల్ ఎత్తుకున్న స్పీకర్ పోచారం శ్రీనివాస్‌రెడ్డి, రాష్ట్ర వక్ఫ్ బోర్డు చైర్మన్ మసీన్, డీసీసీబీ పోచారం భాస్కర్‌రెడ్డి, బాన్సువాడ ఇంచార్జి సురేందర్‌రెడ్డి



ఎస్ఎన్‌పురంలో కంటి వెలుగును ప్రారంభించి మాట్లాడుతున్న స్పీకర్

సందాలను ఎత్తుకున్న స్పీకర్..

అనంతరం బడాపహాడ్‌లో మూడురోజుల పాటు జరిగే సయ్యద్ షాద్దుల్లా హుస్సెన్ బాబా ఉర్సు ఉత్సవాల్లో భాగంగా జలాల్‌పూర్ గ్రామంలోని బాబా షాదుల్లాకు సమర్పించే సందాల్‌ను మొల్ల గప్పార్ ఇంటి నుంచి గ్రామ మసీద్ వద్దకు తీసుకు వచ్చారు. అనంతరం సందాల్‌ను స్పీకర్ ఎత్తుకున్నారు. సందాల్ వద్ద కావలి పాటలు, ఫకీర్ల విన్యాసాలు ఆకట్టుకున్నాయి. గుర్రం పాదాలకు పాలాభిషేకం చెయ్యటం, చిన్న, పెద్దా తేడాలేకుండా ఒంటె కాళ్ల కింద నుంచి దూరుతూ మొక్కులను చెలించుకున్నారు. గుర్రంపై సందాలను మొల్ల, భక్తులు బడాపహాడ్ (గుట్ట)కు తీసుకెళ్ళారు. కార్యక్రమంలో డీసీసీబీ చైర్మన్ భాస్కర్‌రెడ్డి, ఇంచార్జ్ పోచారం సురేందర్‌రెడ్డి, జడ్పీటీసీ హరిదాసు, ఎంపీపీ మేక శ్రీలక్ష్మీ వీర్రాజ్, వైఎస్ ఎంపీపీ దండ్ల బాలరాజు, మార్కెట్ కమిటీ చైర్మన్ మూడ్ కవిత అంబర్ సింగ్, వైస్ చైర్మన్, కార్యదర్శి గోపాల్, మండల అధ్యక్షులు గిరి, సర్పంచులు నేమాని నాగమణి విరాజ్, తిప్పారం అనిత వెంకట్‌గౌడ్, కో ఆప్షన్ మెంబర్ కరీం, ఉపసర్పంచ్ కంది కృష్ణ, మైనార్టీ అధ్యక్షులు హైమద్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ గప్పర్, వక్ఫ్‌బోర్డ్ డిప్యూటీ సూపరింటెండెంట్ జమాల్, తహసీల్దార్ విఠల్, ఎంపీడీఓ బషీరోద్దీన్, ఎంపీఓ చందర్, నామాల సాయిబాబా, కృష్ణరెడ్డి, పలు గ్రామాల సర్పంచులు తదితరులు పాల్గొన్నారు.

ఫైలేరియా బాధితులకు వస్తువులు పంపిణీ



బాధితులకు వస్తువులు పంపిణీ

నవతెలంగాణ-భిక్కనూర్

మండలంలోని కంచర్ల, కాచాపూర్, ఇసన్నపల్లి గ్రామాలలో ఫైలేరియా వ్యాధిగ్రస్తులకు నివారణ వస్తువులను గురువారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎంపీపీ గాల్‌రెడ్డి మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం ఫైలేరియా వ్యాధి నివారణ లక్ష్యంగా ప్రతి ఒక్కరూ ఆరోగ్యంగా ఉండాలనే ఉద్దేశంతో ఫైలేరియా వ్యాధి నివారణ కోసం వస్తువులను పంపిణీ చేయనున్నట్టు సూచించారు. కార్యక్రమంలో కాచాపూర్ సర్పంచ్ బైండ్ల సులోచన సుదర్శన్, కంచర్ల సర్పంచ్ చంద్రకళ మాధవరెడ్డి, ఇసన్నపల్లి సర్పంచ్ రాములు, ఆయా గ్రామ పంచాయతీ కార్యదర్శులు బాలరాజు, ప్రశాంత్, ఏఎన్ఎంలు, ఆశావర్కర్లు, వార్డుసభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

డ్రంక్ అండ్ డ్రైవ్‌లో ముగ్గురిపై కేసు నమోదు

నవతెలంగాణ-భిక్కనూర్

డ్రంక్ అండ్ డ్రైవ్‌లో ముగ్గురిపై కేసు నమోదు చేసినట్టు ఎస్ఐ గాంధీగౌడ్ తెలిపారు. గురువారం మండల కేంద్రంలోని 44వ జాతీయ రహదారిపై స్థానిక చర్చి సమీపంలో మద్యం సేవించి వాహనం నడుపుతున్న ముగ్గురిపై కేసు నమోదు చేసినట్టు వివరించారు. ముగ్గురిని కోర్టులో హాజరుపరిచి, జరిమానా విధించి, కఠిన శిక్ష విధించనున్నట్టు తెలిపారు. తనిఖీల్లో హెడ్ కానిస్టేబుల్ నరేందర్‌రెడ్డి, కానిస్టేబుల్ శ్రీరామ్, సేవియానాయక్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

సీసీ రోడ్డు నిర్మాణ పనులకు భూమిపూజ



పనులకు భూమిపూజ చేస్తున్న రజిత యాదవ్

నవతెలంగాణ-ఎడపల్లి

మండల కేంద్రంలోని నయాబాద్‌లో 12, 13వ వార్డులో సీసీ రోడ్డు నిర్మాణ పనులకు గానూ జడ్పీ వైస్ చైర్‌పర్సన్ రజిత యాదవ్, ఎంపీపీ కే శ్రీనివాస్ గురువారం కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రజాప్రతినిధులు మాట్లాడారు. 12, 13 వార్డులో ప్రజలకు నడవడానికి ఇబ్బందిగా ఉందని తమ దృష్టికి తీసుకురాగా ఎమ్మెల్యే మహమ్మద్ షకీల్ ఆమీర్ సహకారంతో జడ్పీ నిధులు రూ.ఐదు లక్షలు మంజూరు కాగా, గ్రామపంచాయతీ 15వ ఆర్థిక సంఘం నుంచి రూ.1,50,000 మంజూరు కాగా ఆ నిధులతో సీసీ రోడ్డు నిర్మాణ పనులను ప్రారంభించినట్లు వారు తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ ఆకుల మాధవి శ్రీనివాస్, ఎంపీటీసీ సభ్యులు షేక్ జావిద్ బాబా, నాయకులు సదానందం, హైమద్ ఖాన్, ఎల్లయ్య యాదవ్, రాజు తదితరులు పాల్గొన్నారు.

కుర్చీలు, హియరింగ్ ఎయిడ్ వితరణ

నవతెలంగాణ-సదాశివనగర్

ఎల్లారెడ్డి నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు బొంబోతుల సంపత్ గౌడ్ జన్మదినం సందర్భంగా కామారెడ్డి జిల్లా కేంద్రంలోని భవిత సెంటర్ స్కూల్‌లో విద్యార్థులకు కుర్చీలు, హియరింగ్ ఎడ్ (చెవి వినికిడి యంత్రం)ను గురువారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన్ను శాలువాతో సన్మానించి అభినందించారు. స్కూల్ పిల్లలకి మిఠాయిలు పంచారు. కార్యక్రమంలో ఆడిలోజిస్ట్ దివ్యంజలి, భవిత స్కూల్ సిబ్బంది పాల్గొన్నారు.

'మన ఊరు మన బడి'లో
పూర్తయిన పనులకే బిల్లులు చెల్లించాలి

- కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు
- పనుల ప్రగతిపై ఇంజనీరింగ్ విభాగం అధికారులతో సమీక్ష

నవతెలంగాణ-నిజామాబాద్‌సిటీ

ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సదుపాయాల మెరుగుదల కోసం మన ఊరు-మన బడి కార్యక్రమం కింద చేపట్టిన పనులకు సంబంధించి బిల్లుల చెల్లింపులు వెనువెంటనే జరిగేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు అధికారులను ఆదేశించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం సమావేశ మందిరంలో గురువారం కలెక్టర్ మన ఊరు-మన బడి పనుల ప్రగతిపై ఇంజనీరింగ్ విభాగం అధికారులతో మండలాల వారీగా సమీక్ష నిర్వహించారు. ఆయా పాఠశాలల్లో పనులు ఏ దశలో కొనసాగుతున్నాయి, ఇప్పటికే పనులన్నీ పూర్తయ్యి, ప్రారంభోత్సవాలకు సిద్ధంగా ఉన్న బడులు ఎన్ని అని వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఉపాధిహామీ కింద మంజూరైన పనులు చేపట్టేందుకు ఎవరూ ముందుకు రానందున పనుల్లో కొంత జాప్యం జరుగుతోందని అధికారులు కలెక్టర్ దృష్టికి తెచ్చారు. పనులు గ్రౌండింగ్ జరగని పాఠశాలల్లో మరోమారు టెండర్లు పిలిచి, తక్షణమే పనులు ప్రారంభమయ్యేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ముఖ్యంగా రూ.30లక్షలకు పైబడిన విలువ కలిగిన పనులు సైతం వెంటనే ప్రారంభమయ్యేలా కృషి చేయాలన్నారు. ప్రతి మండలంలో తొలి ప్రాధాన్యతగా ఎంపిక చేసిన పాఠశాలల్లో యుద్ధ ప్రాతిపదికన పనులను పూర్తి చేయించి ప్రారంభోత్సవాలకు ఏర్పాట్లు చేయాలన్నారు. పలు పాఠశాలల్లో నిర్దేశిత పనులు పూర్తయినప్పటికీ బిల్లుల చెల్లింపులు జరగలేదని గుర్తించిన కలెక్టర్, తక్షణమే ఎఫ్.టీ.ఓలు జనరేట్ చేయాలని సూచించారు. అప్పుడే పూర్తయిన పనులకు సంబంధించి వర్క్ ఏజెన్సీలకు వెంటవెంటనే బిల్లుల చెల్లింపులు జరుగుతాయని పేర్కొన్నారు. మండల ప్రత్యేక అధికారులు తమ పరిధిలోని పాఠశాలలను సందర్శించి పనుల ప్రగతిని నిశితంగా పర్యవేక్షించాలని, ఏవైనా సమస్యలు నెలకొని ఉంటే వాటిని పరిష్కరించాలని కలెక్టర్ సూచించారు. తదుపరి సమీక్ష జరిపే నాటికి పనుల్లో స్పష్టమైన ప్రగతి కనిపించాలని, సంబంధిత అధికారులు పూర్తి వివరాలతో హాజరు కావాలని ఆదేశించారు. సమీక్షా సమావేశంలో అదనపు కలెక్టర్ చిత్రామిశ్రా, జిల్లా విద్యాశాఖ అధికారి ఎస్.వీ.దుర్గా ప్రసాద్, ఇంజనీరింగ్ విభాగం అధికారులు దేవిదాస్, శంకర్, మురళి, డీఈలు, ఏఈలు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న కలెక్టర్



పాల్గొన్న అధికారులు

కాంగ్రెస్ పార్టీలో చేరిన సర్పంచ్‌లకు
బీఆర్ఎస్ పార్టీతో సంబంధం లేదు

- ఎల్లారెడ్డి మండలాధ్యక్షుడు జలంధర్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్ సత్యం



మాట్లాడుతున్న జలంధర్‌రెడ్డి, సత్యం

నవతెలంగాణ-ఎల్లారెడ్డి

కాంగ్రెస్ పార్టీలో చేరిన సర్పంచ్‌లకు బీఆర్ఎస్ పార్టీతో సంబంధం లేదని ఎల్లారెడ్డి మండలాధ్యక్షుడు జలంధర్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్ సత్యం తెలిపారు. ఎల్లారెడ్డి మండలంలోని కొంతమంది సర్పంచులు కాంగ్రెస్ పార్టీలో చేరినట్టు వివిధ పత్రికల్లో వచ్చిన సందర్భంగా గురువారం ఎల్లారెడ్డి మున్సిపల్ ఆవరణలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. మండలంలోని రుద్రారం సర్పంచ్ బీజేపీ పార్టీకి చెందినవాడని.. అలాగే స్వాతిల్లి సర్పంచ్ ఎప్పుడైనా అవసర నిమిత్తం ఎమ్మెల్యే దగ్గరకు వచ్చి పనులు చేసుకునేవాడని, అలాగే పెద్దరెడ్డి సర్పంచ్ కొడుకు సుధాకర్ గతంలోని కాంగ్రెస్ పార్టీలోనే పనిచేశాడని వీరి ముగ్గురికి బీఆర్ఎస్ పార్టీకి ఎలాంటి సంబంధం లేదని స్పష్టం చేశారు. సమావేశంలో మండల సర్పంచులు దామోదర్, సాయిరాం, రవీందర్‌గౌడ్, కౌన్సిలర్స్ ఎరుకల సాయిలు, కోఆప్షన్ మెంబర్ ఎడ్ల కిషన్, ముజ్జు, పట్టణ అధ్యక్షుడు సతీష్, అధికార ప్రతినిధి రామప్ప, పార్టీ నాయకులు శ్రవణ్‌కుమార్, రాజు, దత్తు అరవింద్‌గౌడ్, షరీఫ్, కిష్టయ్య తదితరులు పాల్గొన్నారు.

సోలార్ వాడకంతో విద్యుత్ బిల్లుల భారం ఉండదు

- అడిషనల్ డీఆర్డీఓ మురళీకృష్ణ

నవతెలంగాణ-లింగంపేట్

గృహ వినియోగదారులు సోలార్ వాడడం వల్ల విద్యుత్తు బిల్లుల భారం పూర్తిగా తగ్గుతుందని సోలార్ యూనిట్ అడిషనల్ డీఆర్‌డీఓ మురళీకృష్ణ అన్నారు. గురువారం మండలంలోని మోతె గ్రామంలో గ్రౌండింగ్ అయిన సోలార్ యూనిట్స్‌ను ఏపీడీ మురళీ కృష్ణ సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈ సోలార్ యూనిట్ (3కేడబ్ల్యూ) విలువ 2.17లక్షలు ఇందులో టీజీబీ లింగంపేట్ ద్వారా బ్యాంక్‌లోన్ 4గురు సంఘ సభ్యులకు రుణం మంజూరు చేసినట్టు తెలిపారు. అదేవిధంగా ఒక్కొక్క సభ్యురాలికి లక్ష రూపాయలు బ్యాంక్ ద్వారా లోన్ ఇచ్చినట్టు వివరించారు. కార్యక్రమంలో డీపీఎంలు రవీందర్‌రావు, రమేష్‌బాబు, సుధాకర్, ఏపీఎంలు, శ్రీనివాస్, రాజిరెడ్డి, అంజాగౌడ్, రాజిరెడ్డి, సీసీలు రాజిరెడ్డి, మెహర్, స్వరూప, అంజగౌడ్, సీఏ పద్మ, అరుణ, వీఓ ప్రెసిడెంట్‌లు సులోచన గంగవ్వ పాల్గొన్నారు.



సోలార్ యూనిట్‌ను పరిశీలిస్తున్న అడిషనల్ డీఆర్‌డీఏ

పాఠశాలకు రూ.25వేలు విరాళం



విరాళం అందజేస్తున్న దృశ్యం

నవతెలంగాణ-లింగంపేట్

మండలంలోని సురాయిపల్లి తాండ స్కూల్ పాఠశాల అధునీకరణకు లింగంపేట్ సింగిల్ విండో చైర్మన్ కుచనపల్లి దేవేందర్‌రెడ్డి రూ.25 వేల నగదును పాఠశాల ప్రధానోపాధ్యాయులు దామోదర్‌కు ఎస్ఎంసీ కమిటీ సభ్యుల సమక్షంలో గురువారం అందజేశారు. సూరాయిపల్లి స్కూల్ తండా పాఠశాలలో ఆంగ్ల బోధన చేపట్టడంతో గిరిజనులు వారి పిల్లలను ప్రభుత్వ పాఠశాలకే పంపుతున్నారు. విద్యార్థుల సంఖ్య అధికం కావడంతో ఇరుకు గదుల మధ్య విద్యా బోధన చేపట్టాల్సి వస్తుంది. దీంతో ప్రధానోపాధ్యాయులు ఎస్ఎంసీ కమిటీ దృష్టికి తీసుకురాగా వారు సింగిల్ విండో చైర్మన్ వద్దకు వెళ్లి అదనపు స్థలం కావాలని పాఠశాల ఆధునీకరణకు విరాళాలు ఇవ్వాలని కోరగా ఆయన సానుకూలంగా స్పందించి రూ.25వేల నగదు, గుంట స్థలాన్ని పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఎస్ఎంసీ కమిటీ సభ్యులకు అప్పగించారు. దీంతో గిరిజన విద్యార్థుల తల్లిదండ్రులు ఆయనకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు దామోదర్, సర్పంచ్ రాజశేఖర్‌రెడ్డి, ఎస్ఎంసీ కమిటీ చైర్మన్ జీలియా నాయక్, తౌరియా, సక్రు నాయక్, శ్రీరామ్, ఎస్ఎంసీ కమిటీ సభ్యులు, విద్యార్థుల తల్లిదండ్రులున్నారు.

సామాన్యులకు ఉపయోగం లేని బడ్జెట్

- పెంటాఖుర్దులో బడ్జెట్ ప్రతుల దహనం

నవతెలంగాణ-బోధన్

కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ కార్పొరేట్ వ్యాపార వర్గాలకు అనుకూలంగా ఉందని సామాన్య ప్రజానీకానికి ఎలాంటి ఉపయోగం లేదని పేర్కొంటూ గురువారం మండలంలోని పెంటాఖుర్దులో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం, వికలాంగుల హక్కుల జాతీయ వేదిక, కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వం బడ్జెట్ ప్రతులను దహనం చేశారు. ఈ సందర్భంగా తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు ఏశాల గంగాధర్ మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ ప్రజలకు అనుకూలమైన బడ్జెట్ కాదని, వ్యాపార ధోరణితో పెట్టుబడుదారులకు దోచిపెట్టె బడ్జెట్ అని అన్నారు. గ్రామీణ ఉపాధి హామీ చట్టం కరోనా కాలంలో సైతం ఎందరో నిరుపేదలకు ఉపాధినిచ్చిందని కానీ 2021 నుంచి క్రమంగా గ్రామీణ ఉపాధి హామీకి కేంద్ర ప్రభుత్వం నిధులు తగ్గిస్తూ, నిరుపేదలకు ఉపాధి లేకుండా చేసే ధోరణితో వ్యవహరిస్తుందని అన్నారు. ఈ బడ్జెట్ ధనికులను మరింత ధనికులుగా తయారు చేసే విధంగా ఉందని పేర్కొన్నారు.



బడ్జెట్ పత్రాలు దహనం చేస్తున్న నాయకులు

ఈ బడ్జెట్‌లో రైతులను పట్టించుకోలేదని, వ్యవసాయ కూలీలను పట్టించుకోలేదని, స్కీమ్ వర్కర్లు, కార్మికులను పట్టించుకోలేదని అన్నారు. నిత్యావసర వస్తువులు, ఆహారపదార్థాల సబ్సిడీని తగ్గించడంతోపాటు, రైతులు వాడే ఎరువుల సబ్సిడీని తగ్గించడం సమంజసం కాదన్నారు. నిత్యావసర సరుకులు ధరలను తగ్గించకపోవడం పేద ప్రజలను దోచుకోవడమే అన్నారు. రాబోయే ఎన్నికల్లో ప్రజలు బీజేపీ ప్రభుత్వాన్ని చిత్తుగా ఓడిస్తారని మండిపడ్డారు. కార్యక్రమంలో వికలాంగుల హక్కుల జాతీయ వేదిక జిల్లా ఉపాధ్యక్షులు గైని రాములు, కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం సమితి జిల్లా ఉపాధ్యక్షులు ఎల్లయ్య, మొహమ్మద్, బాలకృష్ణ, చాకలి జయరాం, లక్ష్మి, సాయవ్వ, రామవ్వ ,పోశవ్వ, సీతాబాయి, లింగమణి పాల్గొన్నారు.

అంగన్వాడీ కేంద్రంలో అన్నప్రాసన

నవతెలంగాణ-పెద్దకొడప్‌గల్

మండల కేంద్రంలోని అంగన్వాడీ కేంద్రంలో పిల్లలకు అన్నప్రసన, అక్షరాభ్యాసం కార్యక్రమాలను గురువారం నిర్వహించారు. అనంతరం అంగన్వాడీ టీచర్ విజయ మాట్లాడుతూ.. పిల్లలకు, గర్భిణులకు, బాలింతలకు కోడిగుడ్లతో పాటు నాణమైన భోజనాన్ని అందిస్తున్నామని వివరించారు.

పిప్రీ అంగన్వాడీ కేంద్రంలో బాలామృతం పంపిణీ

నవతెలంగాణ-ఆర్మూర్

మండలంలోని పిప్రీ గ్రామ 5వ నెంబర్ అంగన్వాడి కేంద్రంలో చిన్నారులకు బాలామృతం, గర్భిణులకు పోషకాహారం పంపిణీ చేసినట్టు టీచర్ వెంకట రమణమ్మ గురువారం తెలిపారు. సీడీపీఓ భార్గవి, ఏసీడీపీవో జ్యోతి ఆదేశాల మేరకు కేంద్రానికి వచ్చే ప్రతి ఒక్కరికి నిర్విరామ సేవలు చేస్తున్నట్టు తెలిపారు.



పూర్తి స్థాయిలో డయాలసిస్ సేవలు

ఎమ్మెల్యే ఆశన్నగారి జీవన్ రెడ్డి

నవతెలంగాణ-ఆర్మూర్

పట్టణంలోని 100 పడకల ఏరియా ఆస్పత్రిలో డయాలసిస్ పూర్తి స్థాయి సేవలు ప్రారంభించబడ్డాయని, కిడ్నీ సంబంధిత రోగులు డయాలసిస్ సేవలను వినియోగించుకోవాల్సిందిగా ఎమ్మెల్యే ఆశన్న గారి జీవన్ రెడ్డి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు . గతంలో నిజామాబాద్ నిర్మల్ ప్రాంతాలలో డయాలసిస్ చేయించుకున్నవాళ్లు అక్కడినుండి నో ఆబ్జెక్షన్ పత్రం తీసుకువస్తే ఏరియా ఆసుపత్రి ఆర్మూర్‌లో డయాలసిస్ సేవలు పొందవచ్చు నని తెలిపారు.

ఉపాధి హామీకి నిధులు తగ్గించారు

- బడ్జెట్లో విద్యారంగాన్ని విస్మరించడం సిగ్గుచేటు
- కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మలు దహనం
- మాక్లూర్‌లో బడ్జెట్ ప్రతులు దహనం

నవతెలంగాణ-కంఠేశ్వర్/నిజామాబాద్‌సిటీ/డిచ్‌పల్లి/ఆర్మూర్/మాక్లూర్

కేంద్ర ప్రభుత్వం కేంద్ర బడ్జెట్లో ప్రభుత్వ విద్యారంగాన్ని విస్మరించడం సిగ్గుచేటు అని భారత విద్యార్థి ఫెడరేషన్ నగర కమిటీ నాయకులు మండిపడ్డారు. గురువారం చెవిలో పువ్వులు పెట్టుకొని స్థానిక ఐటిఐలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ నిజామాబాద్ నగర కార్యదర్శి మహేష్ మాట్లాడుతూ.. కేంద్ర బడ్జెట్లో ప్రభుత్వ విద్యారంగానికి నిర్దిష్ట విధివిధానాలను రూపొందించకపోవడం చూస్తుంటే ప్రభుత్వ విద్యపై ఉన్న నిర్లక్ష్యాని తెలియజేస్తుందన్నారు. 2022-23 బడ్జెట్ అంచనా మొత్తంలో 2.64 కేటాయింపు చేస్తే ఈ బడ్జెట్ అంచనాలో 2.50శాతానికి తగ్గిందన్నారు. విద్యకు జిడిపిలో 3శాతం కూడా హామీ ఇవ్వలేదని అన్నారు. జాతీయ విద్యా మిషన్‌కు బడ్జెట్లో 600 కోట్లు కేటాయించారని, ఇది కూడా గత బడ్జెట్ కంటే తక్కువని తెలిపారు. విద్యా సాధికారత కోసం గత బడ్జెట్ నుండి 826 కోట్లు కేటాయింపు చేశారని, ప్రస్తుతం దాని ప్రస్తావన లేదన్నారు.మధ్యాహ్న భోజన పథకానికి 1200 కోట్లు తగ్గించి పేదవిద్యార్థుల కడుపు కొట్టి ఏమి అభివృద్ధి సాధిస్తారని అన్నారు. ఈ బడ్జెట్‌ను చూస్తుంటే విద్యను ప్రైవేటీకరణకు, కార్పొరేట్ శక్తులకు మిరితం చేసేటట్టుగా ఇలాంటి విద్యా వ్యతిరేక బడ్జెట్ కి వ్యతిరేకంగా రానున్న రోజుల్లో పోరాటాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో నగర ఉపాధ్యక్షులు గణేష్ నగర నాయకులు ఉదయ్, రాజ్ కుమార్,గణేష్, అమాన్ సింగ్, సోమేల్ తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం

కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం

కంఠేశ్వర్: కేంద్ర బడ్జెట్‌లో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకానికి గత బడ్జెట్ కంటే 29 వేల కోట్ల రూపాయలు తగ్గించి 60వేల కోట్లకే పరిమితం చేశారని, దీన్ని సవరించి 2 లక్షల 40 వేల కోట్ల రూపాయలకు పెంచాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో గురువారం నిజామాబాద్‌జిల్లాకేంద్రంలోని హమాల్వాడి చౌరస్తాలో కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా పెద్ది వెంకట్రాములు మాట్లాడుతూ..ప్రతి సంవత్సరం జాతీయ ఉపాధి హామీ పథకానికి బడ్జెట్ తగ్గిస్తూనే వస్తున్నారని అన్నారు. ఇది భవిష్యత్తులో జాతీయ ఉపాధి హామీ పథకాన్ని నిర్మూలించే కుట్రలో భాగమేని ఆందోళన వ్యక్తం చేశారు.

గత సంవత్సరం కంటే 29 వేల కోట్లు తగ్గించి 60 వేల కోట్లప్రకటించారని, పాత పెండింగ్ బిల్లులు 22 వేల కోట్లు ఉన్నాయని, అవి మినహాయిస్తే 38 వేల కోట్ల రూపాయలు మాత్రమే దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాలకు పంచాలని తెలిపారు. 89 వేల కోట్లు కేటాయించిన సంవత్సరమే 50 నుంచి 100 రూపాయల కూలి దాటలేదని, ఈ సంవత్సరం మరింత కూలి తగ్గే ప్రమాదం ఉందన్నారు.

ఈ బడ్జెట్లో భూనిర్వాసితుల సమస్యలు ఊసే లేదని, వ్యవసాయ రంగం మీద ఆధారపడ్డ నిజాం షుగర్ ఫ్యాక్టరీ గురించి ప్రస్తావన లేదని తెలిపారు. కూలి రేట్లు పెరగాలన్నా, 200 రోజుల పని దినాలు పెరగాలన్నా, రోజుకు 600 రూపాయలు కూలి పడాలన్నా కనీసం 2 లక్షల 40 వేల కోట్ల రూపాయలు కేటాయించాలని డిమాండ్ చేశారు. అమలు చేయకపోతే దేశవ్యాప్తంగా సమరశీల పోరాటాలకు సిద్ధమవుతామని హెచ్చరించారు. కార్యక్రమంలో సంఘం జిల్లా కమిటీ సభ్యులు కదం రాజు, నాయకులు రేఖ, బులిబాయ్ తదితరులు పాల్గొన్నారు.

నిజామాబాద్‌సిటీ: విద్యారంగాన్ని కేంద్రబడ్జెట్ విస్మరించిందని ఏఐఎస్ఎఫ్ నిజామాబాద్ అధ్యక్ష కార్యదర్శులు అంజలి, రఘురాం అన్నారు. అఖిల భారత విద్యార్థి సమాఖ్య (ఏఐఎస్ఎఫ్) నిజామాబాద్ జిల్లా సమితి ఆధ్వర్యంలో నగరంలోని జీజీ కాలేజ్ ఎదుట కేంద్రం ప్రభుత్వం దిష్టి బొమ్మను గురువారం దహనం చేశారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ నిజామాబాద్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు మాట్లాడుతూ.. ఈ బడ్జెట్ కేవలం పార్లమెంట్ ఎన్నికల దృష్టిలో పెట్టుకొని ప్రవేశపెట్టారని అన్నారు. బడ్జెట్లో విద్యకు 10 శాతం నిధులు కేటాయించాలని కొఠారికమిషన్ చెప్పిన మోడీ ప్రభుత్వం కనీసం 5 శాతం నిధులు కేటాయించలేదని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం విద్యకు నిధులు తగ్గిస్తు కార్పొరేట్ కంపెనీలకు దోచి పెడుతుందని ఎద్దేవా చేశారు. విద్యార్థులకు సంబంధించిన స్టేషనరి వస్తువులపై జీఎస్టీ ఎత్తివేయడం, కనీసం తగ్గించ లేదని అన్నారు. తెలంగాణ విభజన హామీల్లో ఉన్న జిల్లాకో నవోదయ పాఠశాల, కేంద్రీయ విద్యాలయం, గిరిజన యూనివర్సిటీ ఏర్పాటు ఈ బడ్జెట్ లో అయిన వస్తాయి అనుకుంటే ఈ బడ్జెట్ లో మొండి చేయి చూపించిందని అన్నారు. యూనివర్సిటీ లను నిర్వీర్యం చేస్తూ ప్రైవేట్, విదేశీ యూనివర్సిటీలకు ప్రాధాన్యం ఇచ్చేలా కేంద్ర ప్రభుత్వం వ్యవహరిస్తుందని, ఈ బడ్జెట్ పూర్తిగా విద్యార్థి వ్యతిరేక బడ్జెట్ అని, తెలంగాణ విభజన హామీల్లో ఉన్న విద్యాసంస్థలను తెలంగాణకు కేటాయించకుండా మోడీ ప్రభుత్వం కక్ష చూపిస్తుందని, మోడీ ప్రభుత్వం విద్యార్థి వ్యతిరేక విధానాలపై పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో జిల్లా సహాయ కార్యదర్శి కుషాల్, జిల్లా గర్ల్స్ కన్వీనర్ అంకిత, నగర నాయకులు వంశి, నవిన్, నితిన్, జాలి, పవన్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.



కంఠేశ్వర్ :చెవిలో పువ్వుపెట్టుకుని నిరసన వ్యక్తంచేస్తున్న నాయకులు

డిచ్‌పల్లి: కేంద్ర బడ్జెట్ పూర్తిగా విద్యారంగాన్ని విస్మరించిందని, ఇది కేవలం పార్లమెంట్ ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని ప్రవేశపట్టిన బడ్జెట్ తప్ప విద్యార్థులకు యువకులకు ఈ బడ్జెట్ ద్వారా ఏమీ ప్రయోజనం లేదని అఖిల భారత విద్యార్థి సమాఖ్య ఏఐఎస్ఎఫ్ మండల కార్యదర్శి దినేష్ అన్నారు. కేంద్ర బడ్జెట్‌లో విద్యారంగానికి కేటాయింపులు నిరసిస్తూ గురువారం మండల కేంద్రంలోని రైల్వే స్టేషన్ వద్ద కేంద్ర ప్రభుత్వ దిష్టి బొమ్మను దహనం చేశారు. కార్యక్రమంలో మండల నాయకులు సుమన్,మహేష్,మనోజ్, హరిష్, గౌతమ్, ఫయాజ్ తదితరులు పాల్గొన్నారు.

ఆర్మూర్: అఖిల భారత విద్యార్థి సమాఖ్య ఏఐఎస్ఎఫ్ మండల సమితి ఆధ్వర్యంలో అంబేద్కర్ చౌరస్తాలో కేంద్ర ప్రభుత్వ దిష్టి బొమ్మ దహనం చేశారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ మండల ఉపాధ్యక్షురాలు మమత మాట్లాడుతూ.. తెలంగాణ విభజన హామీల్లో ఉన్న కరీంనగర్ లో ట్రిపుల్ ఐటీ ఏర్పాటు లేదని, జిల్లాలో సైనిక స్కూల్ ఏర్పాటుకే పరిమితం అయిందని, జిల్లాకో నవోదయ పాఠశాలల ఏర్పాటు, కేంద్రీయ విద్యాలయాల ఏర్పాటు, గిరిజన యూనివర్సిటీ ఏర్పాటులో మొండి చేయి చూపించిందని తెలిపారు. యూనివర్సిటీలను నిర్వీర్యం చేస్తూ ప్రయివేటు, విదేశీ యూనివర్సిటీలకు ప్రాధాన్యం ఇచ్చేలా కేంద్ర ప్రభుత్వం వ్యవహరిస్తుందని అన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న ఏఐఎస్ఎఫ్ నాయకులు డివిజన్ సహాయ కార్యదర్శి అంజలి, ఏఐఎస్ఎఫ్ డివిజన్ నాయకులు %బాని% చోటు,రసజ్ఞ, హరిణి, శ్రీలక్ష్మి అక్షయ, మనోహర్ ,సురేష్ ,రోషన్ తదితరులు పాల్గొన్నారు.

మాక్లూర్: కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ కు నిరసనగా బడ్జెట్ పత్రాలను మండలకేంద్రంలో కేవీపీఎస్ నాయకులు గురువారం దహనం చేశారు. ఈసందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి కొండ గంగాధర్ మాట్లాడుతూ ఈ సంవత్సరం ప్రవేశపెట్టిన బడ్జెట్ కార్మిక వర్గాలకు, దళితులకు విరుద్ధంగా ఉందన్నారు. దేశంలో 20శాతం దళితులు ఉండగా 16 శాతం మాత్రమే బడ్జెట్ కేటాయించారన్నారు. ఇచ్చిన బడ్జెట్ ను సక్రమంగా ఖర్చు చేయకపోవడం దారుణమని తెలిపారు. దళితులకు ఇచ్చిన వాగ్దానాలు మరిచిపోయారన్నారు. ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేసే కార్యక్రమం చేస్తున్నారని, అందులో ఎక్కుగా ఉన్నది దళితులు మాత్రమేనని తెలిపారు. కార్యక్రమంలో రమేష్, పద్మారావు, నరేష్ మొదలైన వారు పాల్గొన్నారు.



కంఠేశ్వర్ : నిరసన తెలుపుతున్న వ్యవసాయ కార్మికసంఘం నాయకులు



మాక్లూర్ : బడ్జెట్ ప్రతులను దహనం..



నిజామబాద్ సిటీ : ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో నిరసన తెలుపుతున్న నాయకులు

సబ్ జూనియర్ బాల్ బ్యాట్మెంటన్ జట్టుకు శిక్షణ

నవతెలంగాణ-ఆర్మూర్

ఈనెల 10 నుండి 12వ తేదీ వరకు పట్టణంలోని విజయ్ హై స్కూల్ లో జరిగే 41వ రాష్ట్రస్థాయి సబ్ జూనియర్ బాలుర, బాలికల బాల్ బ్యాట్మెంటన్ క్రీడా పోటీలకు ఎంపికైన వారికి శిక్షణ శిబిరాన్ని ప్రారంభించినట్టు జిల్లా వ్యాయామ ఉపాధ్యాయ సంఘం ప్రధాన కార్యదర్శి టి విద్యాసాగర్ రెడ్డి, ప్రిన్సిపల్ కవిత దివాకర్ గురువారం తెలిపారు. ముఖ్యఅతిథిగా విచ్చేసిన విద్యాసాగర్ రెడ్డి మాట్లాడుతూ జిల్లాను ప్రథమ స్థానంలో నిలపాలని క్రీడాకారులను కోరారు. కార్యక్రమంలో బ్యాట్మెంటన్ సంఘం ప్రధాన కార్యదర్శి శ్యామ్, వ్యాయామ ఉపాధ్యాయుల సంఘం ట్రెజరర్ రాజేందర్, బాల్ బ్యాట్మెంటన్ సంఘ సభ్యులు సురేందర్, వినోద్, వ్యాయామ ఉపాధ్యాయులు సదమస్తుల రమణ ,నరేందర్, మధు తదితరులు పాల్గొన్నారు.

వీఆర్ఏల సమస్యలు పరిష్కరించాలి



వినతిపత్రం అందజేస్తున్న వీఆర్ఏలు

నవతెలంగాణ-ఆర్మూర్

రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు వీఆర్ఏల సమస్యలపై ఎంఎల్ఏ కార్యాలయ సిబ్బందికి గురువారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. 55 ఏండ్లు పైబడిన వీఆర్ఏల వారసులకు ఉద్యోగాలు ఇవ్వాలని, పే స్కేల్ జీవో విడుదల చేయాలని, పదోన్నతులు కల్పించాలని అన్నారు. కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు పృథ్వీరాజ్, ప్రధాన కార్యదర్శి రొడ్డ సాయన్న, గంగారాం, జిల్లా సెక్రటరి వేముల సాయన్న, జిల్లా కో కన్వీనర్లు గున్నం సంతోష్, సురేష్, రాజేశ్వర్, నరేందర్, పద్మ, గంగన్న తదితరులు పాల్గొన్నారు.

ఆలయ ప్రథమ వార్షికోత్సవం

నవతెలంగాణ-మోపాల్

మండలంలోని బోర్గం గ్రామంలో శ్రీ లక్ష్మీనరసింహస్వామి ప్రథమ వార్షికోత్సవాన్ని ఈగ వారి పరివారం, ఆలయ కమిటీ పెద్దలు ఈగ రమేష్ రెడ్డి గారి ఆధ్వర్యంలో గురువారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. వేకువ జామున నుండే భక్తులు తండోపతండాలుగా పాల్గొని హోమం, అర్చన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామం పాడి పంటలో అభివృద్ధి చెందాలని గ్రామ పెద్దలు, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు. కార్యక్రమంలో సందుగారి భూమిరెడ్డి, ఈగ గంగారెడ్డి, కిషోర్ రెడ్డి, రాకేష్ రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, అభిలాష్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

గురుకుల డిగ్రీ కళాశాలల్లో అడ్మిషన్లకు నోటిఫికేషన్ విడుదల

- ఈ నెల 5 వరకు గడువు
- రీజినల్ కో ఆర్డినేటర్ టి.సంపత్ కుమార్

నవతెలంగాణ-కంఠేశ్వర్

రాష్ట్రంలోని గిరిజన సంక్షేమ గురుకుల డిగ్రీ కళాశాలల్లో అడ్మిషన్ల కోసం నోటిఫికేషన్ విడుదలైందని ఆ సంస్థ ప్రాంతీయ సమన్వయకర్త టి. సంపత్ కుమార్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ విద్యా సంవత్సరంలో ఇంటర్ ద్వితీయ సంవత్సరం చదువుతున్న విద్యార్థులు www.tgtwgurukulam.gov.in వెబ్సైట్ ద్వారా ఈనెల 5 వ తేదీలోపు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ప్రత్యేక ప్రవేశ పరీక్ష ద్వారా మెరిట్ ఆధారంగా అడ్మిషన్లను కల్పిస్తామని వెల్లడించారు. పూర్తి వివరాల కోసం (మెదక్ - 7901097706) (కామారెడ్డి -7901097707) (నిజామాబాద్ - 7901097710) సంప్రదించాలని తెలిపారు.

పాఠశాలల్లో అభివృద్ధి పనులు

నవతెలంగాణ-ఆర్మూర్

మండలంలోని దేగం ఉన్నత పాఠశాల, ప్రాథమిక పాఠశాలల్లో విద్యాభివృద్ధి కమిటీ, స్థానిక నాయకుల ఆధ్వర్యంలో రెండు పాఠశాలల్లో అభివృద్ధి పనులు చేపట్టినట్టు ప్రధానోపాధ్యాయులు గురువారం తెలిపారు. పాఠశాలకు రంగులు వేయించడం, నీటి వసతికి ట్యాంకులు ఏర్పాటు చేయడం, మినరల్ వాటర్ ప్లాంట్ పెట్టించడం, టాయిలెట్స్ నిర్మించడం, వంటి పాఠశాలలకు అవసరమైన అన్ని వసతులు సమకూరుస్తు విద్యాభివృద్ధికి తోడ్పడుతున్న గ్రామ విద్యాభివృద్ధి కమిటీ సభ్యులు పాల్గొన్నారు, ఉప సర్పంచ్ సరోజా గంగారెడ్డి, మాజీ సర్పంచ్ గణేష్, మాజీ సొసైటి చైర్మెన్ ముత్యం రెడ్డి, భోజన్న ఆంజనేయులు, సాయన్న, జల్లా రాజ, ముత్తెన్న, చాకలి దేవన్న, గంగమల్లు, భోజన్న ఎల్లయ్యను సన్మానించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఇందుమతి, అనురాధ, శ్రీనివాస్, శ్రీ ధర్, సుమతి, రాజేశ్వర్, నరేందర్, విమల, తదితరులు పాల్గొన్నారు.

నేడు విజ్ఞాన్ హైస్కూల్ వార్షికోత్సవం

నవతెలంగాణ-కంఠేశ్వర్

నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని ఓల్డ్ ఎన్జీవోఎస్ కాలనీ సుభాష్ నగర్‌లోగల విజ్ఞాన్ హైస్కూల్ 30 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా యాన్యువల్ డే సెలబ్రేషన్ శుక్రవారం పాలిటెక్నిక్ కళాశాల మైదానంలో నిర్వహిస్తున్నట్లు పాఠశాల వ్యవస్థాపకులు కవిత జయసింహ గౌడ్ గురువారం ఒక ప్రకటనలో తెలియజేశారు. యాన్యువల్ డే సెలబ్రేషన్స్ సాయంత్రం ఐదు గంటలకు ప్రారంభమవుతాయని ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా నిజామాబాద్ జిల్లా జాయింట్ కలెక్టర్ చంద్రశేఖర్ తోపాటు స్పెషల్ గెస్ట్ గా ఫేమస్ ఫిలిం యాంకర్ మృదుల, జబర్దస్త్ ఫేమ్ జబర్దస్త్ రాము హాజరవుతున్నట్లు తెలిపారు. విద్యార్థుల తల్లిదండ్రులు, మిత్రులు శ్రేయోభిలాషులు ప్రతి ఒక్కరూ హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

క్షత్రియ పాఠశాలకు మెమో జారీ

నవతెలంగాణ-ఆర్మూర్


పట్టణంలోని క్షత్రియ పాఠశాలకు మెమో జారీ చేసినట్టు మండల విద్యాధికారి రాజా గంగారాం గురువారం తెలిపారు.పాఠశాలలో 8వ తరగతి చదువుతున్న బక్కూరి విరాట్ అనే అబ్బాయిని చితకబాదినట్టు సమాచారం అందడంతో పాఠశాల కరస్పాండెంట్ ను వివరణ కోరుతూ మెమో జారీ చేయడం జరిగిందని తెలిపారు.

టీయూ సమస్యలు పరిష్కరించాలి

నవతెలంగాణ-డిచ్‌పల్లి

యూనివర్సిటీలో నెలకొన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని, బాలికలకు నూతన హాస్టల్ నిర్మించాలని, స్పోర్ట్స్ కు ప్రత్యేక బడ్జెట్ కేటాయించాలని, స్పోర్ట్స్ పరికరాలు తీసుకురావాలని, క్యాంటీన్ ప్రారంభించాలని, ఇతర సమస్యలన్నిటినీ పరిష్కారం చేయాలని పీడీఎస్‌యూ నాయకులు డిమాండ్ చేశారు. గురువారం తెలంగాణ యూనివర్సిటీ పీడీఎస్‌యూ కమిటీ ఆధ్వర్యంలో బాలికల హాస్టల్ వద్ద ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో యూనివర్సిటీ అధ్యక్ష, కార్యదర్శులు సంతోష్, జయంతి మాట్లాడుతూ యూనివర్శిటీలో సమస్యలు పరిష్కరించకపోతే పెద్ద ఎత్తున ఉద్యమాలు చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో యూనివర్సిటీ ఉపాధ్యక్షుడు శివ సాయి, నాయకులు అక్షయ్, ఆకాష్, శేషు, శ్రావణి చిన్నారి తదితరులు పాల్గొన్నారు.

ఆర్థిక చేయూత



ఆర్థికసాయం అందజేస్తున్న అధికారులు

నవతెలంగాణ-ఏర్గట్ల

మండలకేంద్రానికి చెందిన వడ్నాల నవ్యశ్రీ వికలాంగురాలు అవడంతో వికలాంగుల ఆర్థిక చేయూత పథకం కింద స్త్రీ,శిశు,సంక్షేమ శాఖ తరపున రూ. 50 వేలు గురువారం అందజేశారు. ఆమె బ్యాంగిల్స్ స్టోర్ ఏర్పాటుకు దరఖాస్తు చేసుకోవడంకోసం దరఖాస్తు చేసుకుంద. డబ్బులు మంజూరు కావడంతో ఎంపీపీ ఉపేందర్ రెడ్డి చెక్కును ఆమె తల్లి వాణికి గురువారం అందజేశారు. కార్యక్రమంలో ఎంపీడీఓ రాజేశం,ఎంపిఓ శివ చరణ్ పాల్గొన్నారు.

7 డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు నమోదు

నవతెలంగాణ-కంఠేశ్వర్

నిజామాబాద్ జిల్లా వ్యాప్తంగా డ్రంక్ అండ్ డ్రైవ్ నిర్వహించగా మద్యం సేవించి వాహనాలు నడుపుతున్న ఏడుగురిపై డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు నమోదైనట్లు ట్రాఫిక్ సీఐ చందర్ రాథోడ్ తెలిపారు. పట్టుబడిన వారితోఉన్నవారికి కలిపి 14 మందికి గురువారం నగరంలోని జిల్లా టిటిఐ కౌన్సిలింగ్ సెంటర్లో కౌన్సెలింగ్ నిర్వహించారు.

ప్రమాద స్థలాన్ని పరిశీలించిన సీపీ

రోడ్డును వెడల్పు చేసి ప్రమాద సూచికలు పెట్టాలని ఆదేశం

నవతెలంగాణ-ధర్పల్లి

తరుచూ ప్రమాదాలు చోటుచేసుకుంటున్న మండలకేంద్రానికి శివారు లోని మూలమలుపు ప్రాంతానిన సీపీ నాగరాజు గురువారం ఆర్అండ్ బి అధికారులకు పిలిపించుకొని పరిశీలించారు. ఈసందర్భంగా ధర్పల్లి మీదుగా సిరికొండ, భీమ్‌గల్ ప్రాంతాలకు నిత్యం వేల సంఖ్యలో ప్రజలు వందల వాహనాలపై ప్రయాణం చేస్తారని ధర్పల్లి ఎస్ఐ సిపి దృష్టికి తెచ్చారు. ఇలాంటి రోడ్డులో ప్రమాదకరమైన మూలమలుపు ఉండటం ద్వారానే నిత్యం ప్రమాదాలు జరుగుతున్నాయని అన్నారు. శిథిలావస్థలో ఉన్న కల్వర్టును తొలగించి నూతన కల్వర్టు నిర్మించడంతోపాటు, మూలమలుపు వద్ద రోడ్డును వెడల్పు చెయ్యాలని ఆర్అండ్ బి అధికారులకు ఆదేశించారు. కొద్ది దూరంలో స్పీడ్ బ్రేకర్లను,ప్రమాద సూచికలు ఏర్పాటు చేసినట్లయితే ప్రమాదాలు జరగకుండా ఉంటాయని అధికారులకు సూచించారు. కార్యక్రమంలో ఏసిపి వెంకటేశ్వర్లు, ట్రాఫిక్ ఏసీపీ నారాయణ, సీఐ సైదా, శ్రీశైలం, ఎస్ఐ వంశీ కృష్ణ రెడ్డి, ఆర్అండ్ బి అధికారులు,పోలీసులు ఉన్నారు,



ఘటనా స్థలాన్ని పరిశీలిస్తున్న సీపీ

ఎంవీఐ రూల్స్‌పై హైర్‌బస్ డ్రైవర్లకు అవగాహన

ట్రాఫిక్ ఏసీపీ

నవతెలంగాణ-కంఠేశ్వర్

ఎంవీఐ నియమ నిబంధనలు, డ్రైవింగ్ నియమ నిబంధనలపై నిజామాబాద్ ట్రాఫిక్ ఏసీపీ నారాయణ ఆధ్వర్యంలో నిజామాబాద్ నగరంలోని ఆర్టీసీ బస్టాండ్ కాన్ఫరెన్స్ హాల్లో అవగాహనా సదస్సును గురువారం నిర్వహించారు. సురక్షిత డ్రైవింగ్‌పై హైర్ బస్ డ్రైవర్ల శిక్షణ కార్యక్రమం ఫిబ్రవరి 2వ నుండి 7 వరకు నిర్వహించాలనే సూచనల మేరకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించినట్లు ట్రాఫిక్ ఏసిపి నారాయణ తెలిపారు. వాహనాలను ముందు అన్ని చూసుకొని నడపాలని, ఈ మధ్యకాలంలో సెల్‌ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేస్తున్న విషయాలు తమ దృష్టికి వచ్చాయని అన్నారు. మితిమీరిన స్పీడ్‌తో రోడ్డు ప్రమాదాలు కూడా జరుగుతున్నాయని, వీటిని అదుపు చేసేందుకే అవగాహన కల్పిస్తున్నామన్నారు. నిబంధనలు పాటించని వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామన్నారు. మధ్యకాలంలో జరిగిన రోడ్డు ప్రమాదాలను వీడియోల రూపంలో చూపిస్తూ డ్రైవర్లకు అవగాహన కల్పించారు. ఒకవేళ రోడ్డు ప్రమాదం జరిగితే బస్సులో ఎంతమంది ఉంటారో ఒకసారి బస్సు డ్రైవర్ ఆలోచించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. వారిని గమ్యస్థానానికి చేర్చే బాధ్యత డ్రైవర్లదని తెలిపారు. కార్యక్రమంలో ఆర్టిసి ఆర్ఎంఎ, ఆర్టీసీ డిఎం, నిజామాబాద్ ట్రాఫిక్ సిఐ చందర్ రాథోడ్, ట్రాఫిక్ సిబ్బంది, 30 మందికి డ్రైవర్లు పాల్గొన్నారు.



ట్రాఫిక్ రూల్స్‌పై అవగాహన కల్పిస్తున్న నారాయణ

విద్యార్థులకు దుప్పట్లు పంపిణీ



నవతెలంగాణ-పెద్దకొడప్‌గల్

మండల కేంద్రంలోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో గురువారం ఎంపీడీఓ, సర్పంచ్ చేతులు మీదుగా విద్యార్థులకు దుప్పట్లను గురువారం పంపిణీ చేశారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ నళిని, ఎంపీడీఓ రాణి, సర్పంచ్ తిర్మల్ రెడ్డి, ఎంపీఓ సూర్యకాంత్, పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

మున్సిపల్ కౌన్సిలర్లకు, కార్పొరేటర్లకు

రూ.5వేల పింఛన్ సౌకర్యం కల్పించాలి

- తెలంగాణ రాష్ట్ర మున్సిపల్ కౌన్సిల్ ఫోరం జిల్లా చైర్మన్ మీర్ నజీర్ అలీ

నవతెలంగాణ-బోధన్

మున్సిపల్ కౌన్సిలర్లకు, కార్పొరేటర్లకు ప్రభుత్వం రూ.5వేల పింఛన్ సౌకర్యం కల్పించాలని తెలంగాణ రాష్ట్ర మున్సిపల్ కౌన్సిల్ ఫోరం జిల్లా చైర్మన్ మీర్ నజీర్ అలీ గురువారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ బడ్జెట్ సమావేశంలో, కార్పొరేటర్లకు, కౌన్సిలర్లకు 5000 రూపాయలు పింఛన్‌తో పాటు, కార్పొరేట్ స్థాయిలో ఉచిత వైద్యం అందించి, హెల్త్‌కార్డు మంజూరు చేయాలని. అలాగే హైదరాబాద్ నగరంలో విశ్రాంతి భవనం ఏర్పాటుకు నిధులు కేటాయించి బిల్లు ప్రవేశపెట్టాలని సీఎం కేసీఆర్‌ను కోరారు.

పంచాయతీ సెక్రెటరీని తొలగించండి

- ఎంపీపీకి గ్రామస్తుల వినతిపత్రం



ఎంపీపీకి వినతినిస్తున్న గ్రామస్తులు

నవతెలంగాణ-ఎల్లారెడ్డి

ఎల్లారెడ్డి మండలంలోని అడివిలింగాల గ్రామ పంచాయతీ కార్యదర్శిని తొలగించాలని ఆ గ్రామస్తులు ఎంపీపీకి గురువారం వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ.. గత పది సంవత్సరాల నుంచి పనిచేస్తున్న గ్రామ సెక్రెటరీ గ్రామాభివృద్ధికి పని చేయడం లేదన్నారు. విధుల్లో సమయపాలన పాటించటం లేదని, పంచాయతీలో నిధులు పుష్కలంగా ఉన్నా.. వీధి దీపాల నిర్వహణలో, తాగునీరు పైపుల లీకేజీల నిర్వహణలో అలసత్వం వహిస్తున్నాడని.. విధుల్లో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న అతన్ని వెంటనే తొలగించి వేరే సెక్రెటరీని తమ గ్రామానికి పంపాలని కోరారు. కార్యక్రమంలో అడవి లింగాల గ్రామస్తులు పాల్గొన్నారు.

అందుబాటులో ఉండి సమస్యలు పరిష్కరించాలి



వార్డుల్లో సమస్యలను పరిశీలిస్తున్న సర్పంచ్

నవతెలంగాణ-గాంధారి

అధికారులు ప్రజలకు అందుబాటులో ఉండి సమస్యలు పరిష్కరించాలని సర్పంచ్ మమ్మాయి సంజీవ్ యాదవ్ అన్నారు. గాంధారి మండల కేంద్రంలో గురువారం గ్రామంలోని అన్ని వార్డులను సందర్శించారు. మిషన్ భగీరథ నీరు వస్తున్నాయా లేదా అని ప్రజలను అడిగి తెలుసుకున్నారు. అలాగే మురికి కాల్వలను పరిశీలించారు. విద్యుత్ దీపాల పని తీరును పరిశీలించారు. ప్రజలకు ఇబ్బందులు ఎదురవ్వకుండా అధికారులు ప్రజలకు అందుబాటులో ఉండి ప్రజల సమస్యలు త్వరగా పరిష్కరించాలని సూచించారు. కార్యక్రమంలో వివిధ వార్డుల వార్డు సభ్యులు, మిషన్ భగీరథ అధికారులు, గ్రామ పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

గ్రామాల్లో సర్కారు లెక్చరర్‌ల అడ్మిషన్స్ డ్రైవ్

నవతెలంగాణ-తాడ్వాయి

తాడ్వాయి ప్రభుత్వ జూనియర్ కళాశాల అధ్యాపకులు గత రెండు రోజులుగా అడ్మిషన్స్ డ్రైవ్ చేపట్టారు. ప్రభుత్వ కళాశాలల్లో ఉన్న వసతులు, ఉత్తమ బోధన, ప్రభుత్వం నిరుపేద ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ విద్యార్థులకు అందిస్తున్న ఉపకార వేతనాలు, ఉచిత విద్య, ఉచితంగా ప్రభుత్వం అందజేస్తున్న పాఠ్య పుస్తకాల గురించి విద్యార్థులకు వివరించారు. అలాగే సర్కారు కళాశాలల్లో చదివి ఉద్యోగాలు పొందిన విద్యార్థుల గురించి తెలియచేశారు. తాడ్వాయి కళాశాలలో చదివిన అనేకమంది విద్యార్థులు పోలీస్, ఆర్మీ ఉద్యోగాలు సాధించారని అధ్యాపకులు వివరించారు. ప్రభుత్వ కళాశాలలో చదివి ప్రభుత్వ ప్రోత్సాహకాలు అందుకోవాలన్నారు. కార్యక్రమంలో అధ్యాపకులు సంతోష్, శ్రీనివాస్, వీరేశం, మల్లేశం, సతీష్, శ్రీకాంత్, సతీష్ కుమార్, సిబ్బంది నర్సయ్య పాల్గొన్నారు.

మండల కార్యవర్గ సమావేశం

నవతెలంగాణ-రామారెడ్డి

మండల కేంద్రంలోని రామాలయంలో బీజేపీ మండల కార్యవర్గ సమావేశాన్ని గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర నాయకులు పైల కృష్ణారెడ్డి మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని, రాష్ట్ర ప్రభుత్వ మోసపూరిత హామీలు, కేంద్ర నిధుల గోల్‌మాల్, ప్రజాసమస్యలపై ప్రజల్లో ఉంటూ, సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని కార్యకర్తలకు సూచించారు. తెలంగాణలో రాబోయే ఎన్నికల్లో ఏర్పడి ప్రభుత్వం బీజేపీ ప్రభుత్వమేనని ధీమా వ్యక్తం చేశారు. కార్యక్రమంలో మండల అధ్యక్షులు గడ్డం ప్రసాద్, నాయకులు గిద్ద వెంకన్న, నారెడ్డి రాజిరెడ్డి, భూమాగౌడ్, కృష్ణ యాదవ్, పోసానిపేట గాండ్ల సాయిలు, పందుల గోపి, ఉప్పల్ వాయి శ్రీనివాస్, గోకుల్ తాండ శంకర్ నాయక్, సురేందర్ సింగ్, మల్లయ్య, రాజు, కన్నాపూర్ తాండ శంకర్ నాయక్, తదితరులు పాల్గొన్నారు.

కంటి వెలుగును సద్వినియోగం చేసుకోవాలి

నవతెలంగాణ-పిట్లం

కంటి వెలుగును ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీఓ బ్రహ్మం అన్నారు. గురువారం మండలంలోని హస్నాపూర్ గ్రామంలో కొనసాగుతున్న కంటి వెలుగు కార్యక్రమాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కంటి సమస్యలను పరీక్షించుకొని కంటి అద్దాలు, నివారణ మాత్రలు, కంటి డ్రాప్స్‌లను పొంది కళ్ళను సురక్షితముగా కాపాడుకోవాలని ఆయన సూచించారు. కార్యక్రమంలో పంచాయతీ సెక్రటరీ నారాగౌడ్, అంగన్వాడీ టీచర్ రాధిక, ఆశ మంజుల తదితరులు పాల్గొన్నారు.

నూతన కలెక్టర్‌కు పుష్పగుచ్ఛం అందజేత

నవతెలంగాణ-బోధన్

నిజామాబాద్ జిల్లా నూతన కలెక్టర్‌గా రాజీవ్ గాంధీ హనుమంతు బుధవారం బాధ్యతలు చేపట్టడంతో ఆయనను బోధన్ ఏఎంసీ వైస్ చైర్మన్ సాలూర షకీల్, డీసీసీబీ డైరెక్టర్ గంగారెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించి స్వాగతించారు.

పీఆర్‌టీయూ డైరీని ఆవిష్కరించిన జడ్పీటీసీ

నవతెలంగాణ-దోమకొండ

మండల కేంద్రంలో పీఆర్‌టీయూ డైరీని జెడ్పీటీసీ సభ్యుడు తిర్మల్‌గౌడ్ గురువారం ఆవిష్కరించారు. కార్యక్రమంలో దోమకొండ మండల శాఖ అధ్యక్షుడు శ్రీనివాస్‌రెడ్డి, రాష్ట్ర శాఖ అసోసియేట్ అధ్యక్షులు పుట్ట శ్రీనివాస్‌రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి రాజేంద్రప్రసాద్, నాయకులు నరసింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వాహన పత్రాలు తప్పనిసరిగా ఉండాలి

- ఎస్ఐ గాంధీగౌడ్

నవతెలంగాణ-భిక్కనూర్

వాహనదారులు వాహనం నడుపుతున్న సమయంలో వాహనపత్రాలు తప్పనిసరిగా ఉండాలని ఎస్ఐ గాంధీగౌడ్ అన్నారు. గురువారం మండలంలోని 44వ జాతీయ రహదారిపై టోల్‌ప్లాజా వద్ద వాహనాల తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా జరిమానాలు పెండింగ్‌లో ఉన్న 25 వాహనాలకు 20వేల రూపాయలు వసూలు చేయడంతో పాటు సీటు బెల్ట్, వాహన పత్రాలు, హెల్మెట్ ధరించని 18 వాహనాలకు 4,500 రూపాయలు జరిమానా విధించినట్టు తెలిపారు. వాహనాల తనిఖీలలో హెడ్ కానిస్టేబుల్ నరేందర్‌రెడ్డి, కానిస్టేబుల్ సిబ్బంది శ్రీరామ్, సేవియా నాయక్ తదితరులు పాల్గొన్నారు.

బడ్జెట్‌లో ఆశాల సమస్యలపై చర్చించాలి



జుక్కల్ : ఆస్పత్రి ఎదుట ధర్నా చేస్తున్న ఆశాలు



భిక్కనూర్ : నిరసన వ్యక్తం చేస్తున్న ఆశాలు

- ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలి
- ఆశాల డిమాండ్
- సీఐటీయూ ఆధ్వర్యంలో ప్రభుత్వ ఆస్పత్రుల ఎదుట ధర్నా

నవతెలంగాణ-జుక్కల్/భిక్కనూర్

2023 ఫిబ్రవరి మూడవ తేదీన నిర్వహించే రాష్ట్ర బడ్జెట్ సమావేశంలో ప్రభుత్వం ఆశాలకు రూ.26 వేల వేతనాలు, ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని సీఐటీయూ నాయకుడు సురేష్ గొండ అన్నారు. గురువారం మండలంలోని వివిధ గ్రామాల ఆశాలు మండల కేంద్రంలోని 30 పడకల ఆసుపత్రి వైద్యుడికి సమస్యలను పరిష్కరించాలని కోరుతూ వినతిపత్రం అందజేశారు. అలాగే ఆస్పత్రి ఎదుట నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా సీఐటీయూ నాయకుడు సురేష్ గొండ మాట్లాడుతూ.. ఆశాలకు ఉద్యోగ భద్రత, పీఎఫ్, ఈఎస్ఐ, కల్పించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మండలంలోని ఆశాలు తదితరులు పాల్గొన్నారు.

భిక్కనూర్ : ఆశా వర్కర్లకు కనీస వేతనం అమలు చేయాలని మండల కేంద్రంలోని ప్రభుత్వ ప్రాథమిక ఆసుపత్రి ముందు ఆశావర్కర్లు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి రోజు ప్రతి ఇంటికి తిరుగుతూ వైద్య సేవలు నిర్వహిస్తున్నా. ప్రభుత్వం ఇప్పటివరకు కనీస వేతనం అమలు చేయలేదని, దీనికి తోడు కంటి వెలుగు కార్యక్రమంలో పని భారం మోపి ఇబ్బందులకు గురిచేస్తుందని తెలిపారు. చాలీచాలని జీతాలతో తమ జీవితాన్ని నెట్టుకొస్తున్న ఆశా వర్కర్లకు రాష్ట్ర ప్రభుత్వం కనీస వేతనం అమలు చేయాలని డిమాండ్ చేశారు.

పథకాలు ప్రజలకు చేరాలి

- అందుకు అధికారులు చర్యలు తీసుకోవాలి
- విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవు
- సర్వసభ్య సమావేశంలో ఎంపీపీ అశోక్ పటేల్



వ్యవసాయాధికారిపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్న ఎంపీపీ

నవతెలంగాణ-బిచ్కుంద

తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను ప్రజలకు అందే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని, పథకాలు పంపిణీ విషయంలో అధికారులు నిర్లక్ష్యం వహిస్తే వారిపై కఠిన చర్యలు తప్పవని ఎంపీపీ అశోక్ పటేల్ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ అశోక్ పటేల్ అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ముందుగా గత సమావేశంలో తీర్మానించిన విషయాలను అధికారులు సభ ముందు చదివి వినిపించారు. సమావేశానికి 8 శాఖల అధికారులు మాత్రమే పాల్గొనడంతో మిగతా శాఖల అధికారులు పాల్గొనకపోవడంపై ఎంపీపీ ఆగ్రహం వ్యక్తం చేశారు. బండ రెంజల్ గ్రామంలో ఇద్దరు రైతులు మృతి చెందగా వారి బీమా ఎన్‌రోల్‌మెంట్ చేయడంలో నిర్లక్ష్యం వహించిన ఏఈవో, వ్యవసాయ అధికారిపై చర్యలు తీసుకునే విధంగా తీర్మానం చేసి జిల్లా అధికారులకు ఫిర్యాదు చేస్తున్నట్టు తెలిపారు. గోపనపల్లి గ్రామంలో ప్రభుత్వ పాఠశాల కబ్జా చేయడానికి కొందరు యత్నిస్తున్నారని వారిపై చర్యలు తీసుకోవాలని, ప్రభుత్వ పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయురాలు గత సంవత్సరం నుంచి లాంగ్ లీవ్ పెట్టి బయటి దేశాలకు వెళ్ళిపోగా విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఉపాధ్యాయురాలపై చర్యలు తీసుకోవాలని సర్పంచ్ శ్రీనివాస్ ఫిర్యాదు చేశారు. మండలంలోని ఆయా గ్రామాల్లో శ్మశానవాటికల్లో విద్యుత్ కలెక్షన్ల కోసం డీడీలు తీసి విద్యుత్ అధికారులకు ఇచ్చి సంవత్సరం కావస్తున్నా ఎలాంటి చర్యలు చేపట్టలేదని, ఆయా గ్రామాల్లోని లైన్‌మెన్లు అందుబాటులో ఉండటం లేదని ఫోన్లు చేసినా స్పందన లేదని, త్రీఫేస్ కరెంటు ఎప్పుడు వస్తుందో ఎప్పుడు పోతుందో అర్థం కాకుండా ఉందని దీంతో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని సర్పంచులు, ఎంపీటీసీలు సభాదృష్టికి తీసుకువచ్చారు. ఈ విషయాలపై వెంటనే చర్యలు తీసుకోవాలని విద్యుత్ ఏఈని ఎంపీపీ ఆదేశించారు. అనంతరం ఎంపీపీ అశోక్ పటేల్ మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి కేసీఆర్ కామారెడ్డి జిల్లా పర్యటనలో 10 కోట్లు ఎస్డీఎఫ్ నిధులు జిల్లాకు మంజూరు చేయగా ఇందులో 1.85 లక్షల నిధులు బిచ్కుంద మండలానికి మంజూరు కాగా ఈ నిధులతో కమిటీ హాల్‌ల నిర్మాణం చేపట్టినట్టు తెలిపారు. మండలానికి మూడు కోట్ల ఎస్డీఆర్ నిధులు మంజూరు అయ్యాయని త్వరలో టెండర్లు పూర్తి కాగానే పనులు మొదలవుతాయని అన్నారు. అధికారులు తమ విధుల పట్ల నిర్లక్ష్యం వహించకుండా ప్రజలకు సంక్షేమ పథకాలు అందే విధంగా చూడాలని ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పనిచేసి గ్రామాల అభివృద్ధికి తోడ్పడుదామన్నారు. కార్యక్రమంలో జడ్పీటీసీ భారతిరాజు, రైతు సమన్వయ సమితి అధ్యక్షులు బసవరాజ్ పటేల్, ఎంపీటీసీ ఫోరం అధ్యక్షులు సిద్దిరాంపటేల్, తహసీల్దార్ రవికాంత్, ఎంపీడీవో ఆనంద్, పుల్కల్ రైతు సహకార సంఘం అధ్యక్షులు రాంరెడ్డి, సర్పంచులు అరుణ్ కుమార్, శ్రీనివాస్, సంగీత, ఎంపీటీసీలు బండకింది సాయిలు, చంద్రకళరాజు, చంద్రకళ, సర్పంచులు, ఎంపీటీసీలు, ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదాల్లో ఇద్దరు మృతి

- వేర్వేరు చోట్ల ఘటనలు



మృతి చెందిన అరవింద్



మృతి చెందిన దుర్గయ్య

నవతెలంగాణ-ఎల్లారెడ్డి

రోడ్డు ప్రమాదాల్లో ఇద్దరు మృతిచెందారు. ఈ ఘటనలు వేర్వేరు చోట్ల చోటుచేసుకున్నాయి. గ్రామస్తులు తెలిపిన వివరాలు ప్రకారం రుద్రారం గ్రామానికి చెందిన పేరు దుర్గయ్య (45) అనే రైతు గురువారం ఉదయం తన స్వగ్రామం నుంచి సోదరుడు రాములుతో కలిసి ఎక్సెల్ బైక్‌పై బాన్సువాడ మార్కెట్‌కు వెళుతుండగా మార్గమధ్యలో నిజాంసాగర్ మండలం హసన్‌పల్లి గ్రామ శివారులోని ఎల్లారెడ్డి బాన్సువాడ ప్రధాన రహదారిపై ఎదురుగా వస్తున్న ద్విచక్ర వాహనం ఢీకొనడంతో పేరు దుర్గయ్య అక్కడికక్కడే మృతి చెందాడు. సోదరుడు రాములుకు స్వల్ప గాయాలయ్యాయి. ఈ నెల 9వ తేదీన తన కొడుకు పెండ్లి ఉండడంతో అంతలోనే ఈ ఘటన చోటుచేసుకుంది. దీంతో ఆ కుటుంబంలో తీవ్ర విషాదం నెలకొంది. మరో ఘటనలో హైదరాబాద్ నుంచి ఎల్లారెడ్డికి వస్తున్న ట్రాలీ ఆటో కొట్టాల్ గ్రామ ఫారెస్ట్ సమీపంలో మూల మలుపు వద్ద అదుపు తప్పి బోల్తా కొట్టడటంతో బీహార్ వాసి అరవింద్ (27) మృతిచెందాడు. డ్రైవర్‌తో పాటు, మరొకరికి గాయాలయ్యాయి.

అనుమానాస్పదంగా ఒకరు మృతి

నవతెలంగాణ-పెద్దకొడప్‌గల్

అనుమానస్పదస్థితిలో ఒకరు మృతిచెందారు. ఎస్ఐ విజయ్‌కొండ తెలిపిన వివరాల ప్రకారం.. అంజనీ గ్రామానికి చెందిన గజ్జెల బలరాం (50) తన పంట పొలంలో అనుమాస్పదంగా మృతి చెంది ఉన్నాడు. అయితే మృతిపై అతని భార్య గజ్జెల శ్యామల అనుమానాలు వ్యక్తం చేయడంతో కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి విచారణ చేపడుతున్నారు. బలరాం మృతి చెందిన విషయం తెలుసుకున్న గ్రామస్తులు అక్కడికి చేరుకొని మృతదేహాన్ని చూసి కంటతడి పెట్టుకున్నారు. అందరితో కలిసి మెలిసి ఉండే బలరాం మృతిచెందడం పట్ల పలువురు విచారం వ్యక్తం చేశారు. మృతునికి కొడుకు, నలుగురు కూతుర్లున్నారు.

ఎలుకల మందు తాగి ఒకరు ఆత్మహత్య

నవతెలంగాణ-ఎడపల్లి

ఎలుకమందు తాగి ఒకరు ఆత్మహత్యచేసుకున్నారు. వివరాలిలా ఉన్నాయి.. మండల కేంద్రానికి చెందిన గంగారాం (51) అనే కొంతకాలం నుంచి తాగుడుకు బానిసయ్యాడు. ఆర్థిక ఇబ్బందులు తాళలేక.. జీవితంపై విరక్తి చెంది ఎలుకల మందు సేవించాడు. అది గమనించిన గంగారం భార్య పోలీసులకు సమాచారం అందించగా చికిత్స నిమిత్తం జిల్లా కేంద్ర ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ పరిస్థితి విషమించి మృతి చెందాడు. మృతుని భార్య భూదేవి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. కాగా మృతునికి కూతురు ఉంది.

సేవాలాల్ మహరాజ్ జయంతిని సెలవుదినంగా ప్రకటించాలి

నవతెలంగాణ-గాంధారి

సేవాలాల్ మహరాజ్ జయంతిని సెలవుదినంగా ప్రకటించాలని గిరిజన విద్యార్థి సంఘం డిమాండ్ చేసింది. గురువారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో గిరిజన విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షుడు ప్రేమ్ దాస్ నాయక్ మాట్లాడుతూ.. శ్రీసంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి ఫిబ్రవరి 15న ఉన్నందున గాంధారి మండల కేంద్రంలో నిర్వహించే జయంతి కార్యక్రమాన్ని మండలంలోని గిరిజనులు విజయవంతం చేయాలని కోరారు. అదే విధంగా గిరిజనులకు గిరిజన బంధును వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. మహరాజ్ జయంతి సందర్భంగా కామారెడ్డి సాధన హాస్పిటల్ వారు ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేస్తున్నట్టు డాక్టర్లు జామున రాథోడ్, వెంకట్ రాథోడ్ తెలిపారని ఆయన వివరించారు. కార్యక్రమంలో నాయకులు పరుశురాం నాయక్, దేవిసింగ్, ప్రకాష్ నాయక్, సర్దార్ నాయక్, ప్రవీణ్, ప్రకాష్, బలరాం నాయక్ తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు నిబంధనలు పాటించాలి

- ఎస్పీ బి.శ్రీనివాస్‌రెడ్డి



మాట్లాడుతున్న ఎస్పీ బి.శ్రీనివాస్‌రెడ్డి

నవతెలంగాణ-సదాశివనగర్

ప్రతి ఒక్కరూ రోడ్డు నిబంధనలు పాటించాలని ఎస్పీ బి.శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. గురువారం మండలంలోని మర్కల్ స్టేజి వద్ద గల అశోక్ గార్డెన్‌లో పోలీసులు రోడ్డు నియమాలపై అవగాహన కల్పించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా ఎస్పీ బి.శ్రీనివాస్‌రెడ్డి హాజరై మాట్లాడారు. ద్విచక్రవాహనంపై వెళ్లేవారు ప్రతి ఒక్కరూ హెల్మెట్ ధరించాలని సూచించారు. ఈ సూచనలను పాటించాలని అమ్మనాన్నలకు తెలుపాలని సాంఘీక సంక్షేమ మహిళ డిగ్రీ కళాశాల విద్యార్థులకు సూచించారు. రోడ్డు నియమాలను పాటించకపోవడం వల్లే ప్రమాదాలు జరుగుతున్నాయని ఆయన వివరించారు.

కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ అన్యోన్య, డీఎస్పీ శ్రీనివాస్, ఆర్టీఓ వాణి, డీఎస్పీ రోడ్ సెఫ్టి చంద్రబాను, డీఎస్పీ ఉదయ్ క్రిష్ణ, సదాశివనగర్ సీఐ రామన్, ఎస్ఐ రాజేష్, వివిధ మండలాల ఎస్ఐలు, పోలీసులు వివిధ గ్రామాల సర్పంచ్‌లు, దాబా యజమానులు, హోటల్ నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

వేతన జీవులను వంచించిన కేంద్ర ప్రభుత్వం

- ప్రభుత్వం వేతనాలపై భారీగా పన్ను వేయటమే అర్థరహితమని
- తెలంగాణ గిరిజన ఉద్యోగుల సంఘం

నవతెలంగాణ-సదాశివనగర్

ఆదాయపు పన్ను మినహాయింపు పరిమితిని స్వల్పంగా పెంచి మధ్యతరగతి వేతన జీవులకు భారీ ఊరట పేరుతో ప్రచారం చేసుకోవటం సమంజసం కాదని తెలంగాణ గిరిజన ఉద్యోగుల సంఘం అభిప్రాయపడింది. ఈ మేరకు గురువారం తెలంగాణ గిరిజన ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు రాథోడ్ అశోక్ సింగ్, సంతోష్ నాయక్ ఒక ప్రకటన విడుదల చేశారు. పాత, కొత్త పన్ను విధానాలను కొనసాగిస్తూ క్రమంగా పాత పన్ను విధానాన్ని ఎత్తివేయటానికే కేంద్రప్రభుత్వం ప్రయత్నిస్తున్నట్టు ఈ బడ్జెట్ ద్వారా స్పష్టమైందని పేర్కొన్నారు.

పరోక్ష పన్నుల ద్వారా వేతనాల నుంచి ఆదాయాన్ని రాబట్టుకుంటున్న ప్రభుత్వం వేతనాలపై భారీగా పన్ను వేయటమే అర్థరహితమని వివరించారు. కార్పోరేట్లు, ధనికులకు అధిక పన్ను రాయితీ ఇచ్చిన ప్రభుత్వం చిన్న, మధ్యతరగతి ఉద్యోగులకు ఏమాత్రం ప్రయోజనం కలిగించలేదని పేర్కొన్నారు. కొత్త పన్ను విధానంలో పన్ను రాయితీ రూ.5.00 నుంచి రూ.7.00లక్షలకు పెంచారని, కానీ పాత విధానంలో ఎలాంటి మినహాయింపులుండవని తెలిపారు. అధికాదాయ వర్గాలకు మాత్రమే ఇది కొంత మేరకు ఉపయోగకరమని వివరించారు.

తక్కువ వేతనాదాయ వర్గాలు వినియోగించుకుంటున్న పాత పన్ను విధానంలో స్టాండర్డ్ డిడక్షన్ రూ.2.50 లక్షల నుంచి రూ.3.00లక్షలకు పెంచటం నామమాత్రమేనని పేర్కొన్నారు. మొత్తంగా కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రతపాదించిన బడ్జెట్ సగటు వేతన జీవులకు ఏమాత్రం సంతృప్తిని కలిగించలేదని తెలిపారు

విశ్వకర్మల హర్షం

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

కేంద్రప్రభుత్వం విశ్వకర్మలకు బడ్జెట్‌లో దేశవ్యాప్తంగా 81 లక్షల విశ్వ కర్మ గ్రూపులకు పీఎం విశ్వకర్మ యువజన పథకాన్ని ప్రకటించడం హర్షించదగిన విషయమని అన్నారు. గురువారం నగరంలోని విశ్వకర్మలు దేశప్రధాని నరేంద్రమోడీ చిత్రపటానికి నగర స్వర్ణకార సంఘం కార్పొరేషన్ ఆధ్వర్యంలో పాలాభిషేకం చేసి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో నగర అధ్యక్షులు గుత్ప సదానంద చారి, ప్రధాన కార్యదర్శి కటకం ప్రభు చారి, కోశాధికారి కట్ట చిరంజీవి, రాష్ట్ర స్వర్ణకార సంఘం కార్యదర్శి విశ్వ రోజు లక్ష్మణాచారి, కార్యవర్గ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

పంచాయతీ కార్యదర్శులతో సమీక్ష సమావేశం

నవతెలంగాణ-రాజంపేట్

మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్లతో ఎంపీడీవో బాలకిషన్ సమీక్ష సమావేశం గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సమావేశంలో గ్రామపంచాయతీకి సంబంధించిన అంశములు, ఉపాధిహామీ కార్యక్రమాల అంశములు, లేబర్ టర్నోవర్, తదితర అంశములపై సమావేశం నిర్వహించామన్నారు. అనంతరం గ్రామంలో గల పారిశుధ్య పనులను పరిశీలించారు. సమావేశంలో ఎంపీఓ రఘురాం, ఏపీవో భాస్కర్, ఈసీ రాధిక, పంచాయతీ కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్లు, టీఏలు తదితరులు పాల్గొన్నారు.

మైనార్టీ గురుకులంలో ఘోరం

- అనుమానాస్పదంగా విద్యార్థి మృతి

నవతెలంగాణ-డిచ్‌పల్లి

నిజామాబాద్ జిల్లా డిచ్‌పల్లి మండలం బర్దిపూర్ శివారులోని తెలంగాణ మైనార్టీ గురుకుల బాలుర పాఠశాలలో ఓవిద్యార్థి అనుమానాస్పదంగా మృతిచెందాడు.గురువారం ఇద్దరు విద్యార్థుల మధ్య ఘర్షణ జరిగింది. ఈ ఘటనలో నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని గౌతంనగర్‌కు చెందిన షేక్ సోఫియాన్ (14) అనే విద్యార్థి మృతి చెందడం ఆ కుటుంబంలో తీవ్ర విషాదం నింపింది. పోలీసులు, మృతుడి కుటుంబీకులు, గురుకుల పాఠశాల సిబ్బంది తెలిపిన వివరాల ప్రకారం.. గురువారం మధ్యాహ్న భోజనం కోసం విద్యార్థులు మెస్‌కు చేరుకున్నారు. వారిలో 9 వ తరగతి చదువుతున్న విద్యార్థులు సోఫియాన్, అతీఫ్‌లు ప్లేట్లలో భోజనం వడ్డించుకుని తినడానికి బెంచీ వద్దకు చేరుకున్నారు. నేను ముందు వచ్చాను. అంటే నేను వచ్చానని బెంచీపై కూర్చునే విషయంలో ఇద్దరూ గొడవ పడ్డారు. ఆవేశానికి లోనైన అతిఫ్ పిడికిలి బిగించి సోఫియాన్ చాతీపై బలంగా కొట్టడంతో అతడు నేలపై బోర్లాపడిపోయాడు. మెస్ హాల్లో ఉన్న ఉపాధ్యాయులు, తోటి విద్యార్థులు వెంటనే అక్కడి చేరుకుని సోఫియాన్ ను లేపగా అప్పటికే ఆపస్మారక స్థితికి చేరుకున్నాడు. ఆందోళన చెందిన ఉపాధ్యాయులు విషయాన్ని పాఠశాల ప్రిన్సిపాల్ ఎండీజమీల్ కు తెలిపారు. వెంటనే సోఫియాన్ ను జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జనరల్ ఆస్పత్రికి తరలించారు. సోఫియాన్ ను


మృతుడు (ఫైల్)

పరీక్షించిన వైద్యులు అప్పటికే మృతి చెందినట్లు ప్రకటించారు. దీంతో ఉపాధ్యాయులు మృతుడి కుటుంబసభ్యులకు సమాచారం ఇచ్చి వారు వచ్చిన తర్వాత తమపై దాడి చేస్తారేమోననే భయంతో అక్కడి నుంచి వెళ్లిపోయారు. ఆస్పత్రికి చేరుకున్న సోఫియాన్ తల్లి, కుటుంబీకులు, బంధువులు మృతదేహం వద్ద కన్నీరు మున్నీరుగా విలపించారు. విద్యార్థి మృతిపై పాఠశాల ప్రిన్సిపాల్, సిబ్బంది భిన్నమైన కారణాలు చెప్పడంతో సోఫియాన్ కుటుంబీకులు, బంధువులు ప్రభుత్వ ఆస్పత్రి వద్ద ఆందోళనకు దిగారు. వెంటనే మైనార్టీ స్కూల్ సిబ్బందిపై చర్యలు తీసుకోవాలని ప్రిన్సిపాల్ తో సహా, బాధ్యులైన సిబ్బందిని సస్పెండ్ చేయాలని వారు డిమాండ్ చేశారు. మృతుడి తల్లి ఫిర్యాదు మేరకు అనుమానస్పద మృతిగా కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు డిచ్ పల్లి ఎస్సై కచ్చకాయల గణేష్ తెలిపారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరుగకుండా ముందు జాగ్రత్తగా మైనార్టీ గురుకుల పాఠశాల వద్ద డిచ్ పల్లి పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు.

దేశ సేవలో యువత ముందుండాలి


విద్యార్థులకు మెమోంటోలు అందజేసిన సత్యశోధక్ చైర్మన్

నవతెలంగాణ-సిరికొండ

దేశంకోసం తమ వంతు సేవ చేయాలని, లక్ష్యంతో యువత ముందుకు రావడం స్ఫూర్తిదాయకమని, దేశ సేవలో యువత ముందుండాలని సత్యశోధక్ ఎడ్యుకేషనల్ సొసైటీచైర్మన్ రావుట్ల నర్సయ్య అన్నారు. ఇటీవల ప్రకటించిన అగ్నిపథ్ ఫలితాలలో సత్యశోధక్ పాఠశాలకు చెందిన పూర్వ విద్యార్థులు గడ్డల నిహాల్, దేశెట్టి అరుణ్ కుమార్ ఇండియన్ ఆర్మీ జనరల్ డ్యూటీ విభాగంలో ఎంపికైనట్లు తెలిపారు. వీరిని ఆయన గురువారం సత్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.... యువకులు చెడు వ్యసనాలకు బానిసలు కాకుండా ఆత్మవిశ్వాసం, ధృఢ సంకల్పం నిరంతర శ్రమతో అనుకున్న లక్ష్యంకోసం పట్టుదలతో ప్రయత్నించాలని అన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు గంగారెడ్డి, శంకర్, రవి, సతీష్, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

ఇంటిగ్రల్ ఫౌండేషన్ స్కూల్ గుర్తింపును రద్దు చేయండి


వినతిపత్రం అందజేస్తున్న టీజీవీపీ నాయకులు

నవతెలంగాణ-నిజామాబాద్‌సిటీ

ఇంటిగ్రల్ ఫౌండేషన్ స్కూల్ గుర్తింపును రద్దు చేయాలని టీజీవీపీ నగర అధ్యక్షుడు అఖిల్ అన్నారు. టీజీవీపీ ఆధ్వర్యంలో గురువారం ఎంఇఓ రామారావుకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా అఖిల్ మాట్లాడుతూ సరైన మౌలిక సదుపాయాలు, భద్రత ప్రమాణాలు లేదని తెలిపారు. నిజామాబాద్ నగరంలోని బోధన్ రోడ్డులో సొంత భవనం, విద్యార్థులకు అవసరమైన వసతులు లేక ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. భద్రతా పరమైన ప్రమాణాలు లేకుండా, వాణిజ్య సముదాయాల పైన అద్దె భవనంలో నిర్వహించడం సరైన పద్ధతి కాదని తెలిపారు. కేవలం ఏడవ తరగతి వరకే అనుమతులు తీసుకొని పదవ తరగతి వరకు క్లాసులు నిర్వహిస్తూ, విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడుతున్నారని తెలిపారు. ఇంటిగ్రల్ ఫౌండేషన్ స్కూల్ గుర్తింపును రద్దు చేస్తూ, యాజమాన్యంపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మనోజ్, వరుణ్, సాయి తదితరులు పాల్గొన్నారు.

కలెక్టర్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన నాయకులు

- కొత్త కలెక్టర్‌కు పలువురి అభినందనలు

నవతెలంగాణ-నిజామాబాద్‌సిటీ/కంఠేశ్వర్

జిల్లా నూతన కలెక్టర్‌గా బాధ్యతలు చేపట్టిన రాజీవ్ గాంధీ హన్మంత్‌ను సీపీఐ నాయకులు గురువారం మర్యాద పూర్వకముగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో సిపిఐ నాయకులు పి.సుధాకర్, వై.ఓమయ్య, ఏ.విఠల్ గౌడ్, రఫీక్ ఖాన్, హనుమాన్లు పాల్గొన్నారు.

రెడ్ క్రాస్ అధ్వర్యంలో...

నూతనంగా వచ్చిన కలెక్టర్ రాజీవ్ గాంధీ హన్మంతుని రెడ్ క్రాస్ సొసైటీ సభ్యులు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో రెడ్ క్రాస్ జిల్లా చైర్మన్ బుస్స ఆంజనేయులు, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు తోట రాజశేఖర్, జిల్లా కోశాధికారి కరిపే రవీందర్, ఈ.సి సభ్యుడు సూర్య నారాయణ, డివిజన్ వైస్ చైర్మన్ మురళి కృష్ణ, పి.ఆర్.ఓ బొద్దుల రామకృష్ణ, పోతన్న పాల్గొన్నారు.

కంఠేశ్వర్ :నూతనంగా నిజామాబాద్ జిల్లా కలెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన రాజీవ్ గాంధీ హనుమంతును నిజామాబాద్ జిల్లా విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యుడు మార ప్రభు గురువారం నిజామాబాద్ జిల్లా సమీకృత కలెక్టరేట్ కార్యాలయంలో పుష్పగుచ్ఛం అందజేసి మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం శాలువాతో ఘనంగా సత్కరించి నిజామాబాద్ జిల్లాకు వచ్చినందుకు ప్రత్యేకంగా శుభాకాంక్షలు తెలియజేశారు.


కలెక్టర్‌ను సన్మానించిన రిటైర్స్ పర్సన్స్


కలెక్టర్‌కు పూలబొకేను అందజేస్తున్న ఆఫీసర్

నిజామాబాద్ జిల్లా నూతన కలెక్టరుగా బాధ్యతలు చేపట్టిన రాజీవ్ గాంధీ హనుమంతుని తెలంగాణ ఆల్ పెన్షనర్స్, రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ నిజామాబాద్ జిల్లా ప్రతినిధి బృందం గురువారం కలిసి అభినందనలు తెలిపింది. ఈ సందర్భంగా వారు ఎంప్లాయిస్ హెల్త్ స్కీంను, వెల్నెస్ సెంటర్‌ను పటిష్టపరిచేందుకు చర్యలు తీసుకోవాలని, పెన్షనర్ల సమస్యలను పరిష్కరించేందుకు సహకరించాలని వారు విజ్ఞప్తి చేశారు. ఎల్లవేళలా పెన్షనర్లకు అండగా ఉంటానని కలెక్టర్ హామీ ఇచ్చారు. కలెక్టర్‌తో పాటు అడిషనల్ కలెక్టర్ బి.చంద్రశేఖర్, సంఘం జిల్లా అధ్యక్షులు కే.రామ్మోహన్‌రావు, ప్రధాన కార్యదర్శి ఎస్. మదన్మోహన్, కోశాధికారి ఈవీల్. నారాయణ, జిల్లా నాయకులు నర్రా రామారావు, ముత్తారం నరసింహస్వామి, బోజారావ్, బాబా గౌడ్, సాయన్న, శంకర్, దుర్గయ్య, రాధా కిషన్, అందే సాయిలు, తదితరులు పాల్గొన్నారు.

గంగారా తండాలో కంటి శిబిరం ప్రారంభం



నవతెలంగాణ-డిచ్‌పల్లి

కంటివెలుగు శిబిరాన్ని ఇందల్ వాయి ప్రభుత్వ ఆస్పత్రి పరిధిలోని గంగారా తండాలో తిర్మన్‌పల్లి ఎంపీటీసీ చింతల దాస్, ఎంపిఓ రాజ్ కాంత్ రావు వైద్య సిబ్బందితో కలిసి గురువారం ప్రారంభించారు. ఆశా కార్యకర్తలు ఇంటింటికి తిరిగి కంటి సమస్యలతో బాధపడుతున్న వారిని గుర్తించి కంటి పరీక్ష శిబిరానికి రప్పించారు. పలువురికి కంటి పరీక్షలు నిర్వహించారు. మోతే బిందు శస్త్ర చికిత్స అవసరం ఉన్నవారికి జిల్లా ప్రధాన ఆస్పత్రికి రిఫర్ చేశారు. కార్యక్రమంలో ఇందల్ వాయి ప్రభుత్వ ఆసుపత్రి సిబ్బంది అరుంధతి, భాను ప్రియ, బండ ప్రమీల, ఆసిఫా, తోపాటు తదితరులు పాల్గొన్నారు.

ట్రాన్స్‌ఫార్మర్ నుంచి చెలరేగిన మంటలు

- రూ.37 లక్షల నష్టం
- ఘటన స్థలాన్ని పరిశీలించిన విద్యుత్ శాఖ అధికారులు

నవతెలంగాణ-డిచ్‌పల్లి

మండలంలోని బర్దీపూర్ ఎత్తిపోతల పథకానికి సంబంధించిన భారీ ట్రాన్స్‌ఫార్మర్ నుంచి గురువారం ప్రమాదవశాత్తు మంటలు లేచాయి. ఈ ఘటనలో రూ.37 లక్షల రూపాయల నష్టం వాటిల్లినట్లు రైతులు చెప్పారు. ఘటన స్థలాన్ని విద్యుత్తు, ఇరిగేషన్ అధికారులు, రైతులు చేరుకుని పరిశీలించారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ.. ఆర్టీసీ చైర్మన్ నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ సహకారంతో ఎత్తిపోతల వద్ద భారీ ట్రాన్స్‌ఫార్మర్ మంజూరు చేయించుకున్నామని తెలిపారు. గత ఏడాది మార్చిలో ఈ ట్రాన్స్‌ఫార్మర్ బిగించినట్లు రైతులు వివరించారు. ట్రాన్స్‌ఫార్మర్ కాలిపోవడతో ఆయకట్టు రైతులందరికి తీవ్ర ఇబ్బందులు ఎదురవుతాయని వారు పేర్కొన్నారు. ట్రాన్సఫార్మర్ నుంచి మంటలు ఎలా వచ్చాయనేది ఇంకా తెలియలేదని, రైతుల ఆధ్వర్యంలో ఈట్రాన్స్‌ఫార్మర్ నిర్వహణ కొనసాగుతుందని వారన్నారు. విషయం తెలుసుకున్న విద్యుత్ శాఖ ఎస్ఈ రవీందర్, డీఈ, డిచ్‌పల్లి ఉత్తమ్, డీఈఈ, ఎంఆర్ టి రాజేశ్వర్, ఏడీఈ రూరల్ బాలేష్, ఏఈ బర్దిపూర్ రాజేందర్ తదితరులు సందర్శించి రైతులకు అడిగి వివరాలు తెలుసుకున్నారు.


మంటలను ఆర్పుతున్న ఫైర్ సిబ్బంది

ప్రయాణికుల పట్ల మర్యాదగా ప్రవర్తించాలి

- డిప్యూటీ ఆర్ ఎం శంకర్


డ్రైవర్‌ను సన్మానిస్తున్న ఆర్టీసి మేనేజరటీ

నవతెలంగాణ-ఆర్మూర్

టీఎస్‌ఆర్టీసీ బస్సు డ్రైవర్లు ప్రయాణికులతో మర్యాదగా ప్రవర్తించాలని డిప్యూటీ ఆర్‌ఎం శంకర్ అన్నారు. గురువారం రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ చైర్మన్ బాజిరెడ్డి గోవర్ధన్ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ వీసీ సజ్జనార్ ఆదేశాల మేరకు మర్యాద, సురక్షితడ్రైవింగ్‌అనే కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సెల్‌ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేయొద్దని తెలిపారు వర్షాకాలం, చలికాలంలో పొగ మంచు కారణంగా రోడ్డు సరిగా కనిపించకపోవడంతో ప్రమాదాలు జరగవచ్చని అన్నారు. జాగ్రత్తగా రోడ్డు సంకేతాలను పాటిస్తూ సమయస్ఫూర్తితో డ్రైవింగ్ చేయాలని సూచించారు. కార్యక్రమంలో ఆర్టీసీ హెయిర్ బస్‌లో 15ఏండ్ల నుండి డ్రైవింగ్ చేస్తున్న సీనియర్ డ్రైవర్ బాలయ్యను మేనేజర్ శాలువాతో సన్మానించారు. టీఎస్‌ఆర్‌టీసీ మేనేజర్ కవిత, ఆఫీస్ సూపరింటెండెంట్ పృథ్వీరాజ్, సేఫ్టీ వార్డెన్ రెడ్డి అహ్మద, బాలయ్య, బద్రీనాథ, మోహన్, లింగం, రాజేందర్, తదితరులు పాల్గొన్నారు.

అధికార దుర్వినియోగానికి పాల్పడిన

బాల్కొండ ఎంఈఓను సస్పెండ్ చేసి విచారణ చేపట్టాలి

డీటీఎఫ్

నవతెలంగాణ-కంఠేశ్వర్

అవినీతి, అక్రమాలకు అధికార దుర్వినియోగానికి పాల్పడుతున్న బాల్కొండ ఎంఈఓను వెంటనే సస్పెండ్ చేసి సమగ్ర విచారణ చేపట్టి చర్యలు తీసుకోవాలని జిల్లా విద్యాశాఖ అధికారి దుర్గాప్రసాద్‌కు డెమొక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షుడు, ప్రధాన కార్యదర్శి బాలయ్య, రాజయ్య విజ్ఞప్తి చేసినట్టు ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.. మెండోరా మండలానికి ఇన్చార్జిగా వ్యవహరిస్తున్న ఎంఈఓ బి. రాజేశ్వర్ నూతన ఎమ్మార్సీ భవన ప్రారంభోత్సవానికి ఖర్చులకు విరాళాల పేరిట బాల్కొండ, ముప్కాల్, మెండోరా మండలాలలో ఉపాధ్యాయుల దగ్గర వెయ్యి నుండి 5 వేల రూపాయల వరకు బలవంతంగా వసూలు చేయడం మండలంలో చర్చనీయాంశం అయ్యిందని తెలిపారు. ప్రైవేట్ పాఠశాలలు యాజమాన్యాలు కోచింగ్ సెంటర్ యజమానులు, గురుకుల పాఠశాల ఉపాధ్యాయుల నుండి విరాళాలు సేకరించారన్నారు. ఎమ్మార్సీ భవనానికి ప్రభుత్వమే నిధులు విడుదల చేస్తుందని, విరాళాలు సేకరించడం అధికార దుర్వినియోగమే అవుతుందని తెలిపారు. 2020లో కరోనా సందర్భంగా వలసదారులకు భోజనం, అంబలి ఏర్పాటు చేయాలని ఉపాధ్యాయులు విరాళాలు సేకరించి ఎంఈఓ దగ్గర ఉంచితే లెక్కలు ఇవ్వకపోవడం అందరికీ తెలుసన్నారు. గతంలో ముప్కాల్ ఉన్నత పాఠశాలలో పనిచేసిన కాలంలో పాఠశాల స్వర్ణోత్సవాల పేరిట లక్షల రూపాయలు వసూలు చేసి లెక్కలు చూపకుండా కాజేసిన విషయమై గ్రామ యువత నిలదీసిన సందర్భంలో ఫేక్ బిల్లులతో పాఠశాల గ్రాంట్ల దుర్వినియోగం ఆరోపణలు సదరు ఎంఈఓ ఎదుర్కొన్నాడని తెలిపారు. వర్క్ అడ్జస్ట్మెంట్ కింద డిప్యూటేషన్లు నిబంధనలకు లోబడి సదరు ఎంఈఓ పెట్టలేదని, ఈ డిప్యూటేషన్లలో అక్రమాలు విచారణలో బయటపడతాయని అన్నారు. పాఠశాల ప్రార్థనకు హాజరుకాని ఉపాధ్యాయుల వివరాలు సేకరించి డబ్బులు డిమాండ్ చేయడం లేదంటే జిల్లా విద్యాశాఖ అధికారికి ఫిర్యాదు చేస్తానని బ్లాక్ మెయిల్ చేయడం ఆయనకు పరిపాటుగా మారిందని తెలిపారు. జిల్లా విద్యాశాఖ తక్షణమే స్పందించి అక్రమాలు, అధికార దుర్వినియోగానికి పాల్పడిన బాల్కొండ ఎంఈఓ రాజేశ్వర్‌ను సస్పెండ్ చేసి సమగ్ర విచారణ జరిపి క్రమశిక్షణ చర్యలు తీసుకోవాలని కోరారు.

చర్చి నిర్మాణానికి అనుమతులు ఇవ్వొద్దు

- చర్చినిర్మాణ స్థలంవద్ద విద్యుత్ సరఫరా పనులు నిలిపివేత
- అధికారులకు ఫిర్యాదు



నవతెలంగాణ-డిచ్‌పల్లి

మండలంలోని ఖిల్లా డిచ్ పల్లి గ్రామం వైపు వెళ్లే రోడ్డు పక్కన ఏర్పాటు చేసిన గృహ నిర్మాణాల వెంచర్‌లో చర్చి నిర్మాణం చేసేందుకు పథకం పన్నిన ఆంధ్రప్రదేశ్‌కు చెందిన ఇద్దరు మెస్త్రీలపై ఘనపూర్ గ్రామ పంచాయతీ కార్యదర్శికి సర్పంచ్ గడ్డం రాధాకృష్ణ రెడ్డి, ఉప సర్పంచ్ అసాది రవిమధర్‌తో కలిసి గ్రామస్తులు గురువారం ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వెంచర్ చుట్టూ పక్కల గృహనిర్మాణ ప్లాట్స్ వారు కలిసి చర్చి నిర్మాణానికి అనుమతులు ఇవద్దని పిర్యాదు చేశారు. నిర్మాణ పనులు ఆపకపోతే పెద్ద ఎత్తున ధర్నా చేస్తామని హెచ్చరించారు. అనంతరం విద్యుత్ పనులు నిలిపివేశారు. విద్యుత్‌శాఖ అధికారి చర్చినిర్మాణ పనులకు అతి ఉత్సాహం చూపుతున్నారని, విద్యుత్ ఎక్కడికి అంటే అక్కడికి సరఫరా చేయడమే తమ బాధ్యతని ఫోన్ ద్వారా డిచపల్లి గ్రామస్థులతో వాగ్వాదానికి దిగడంతో గ్రామస్థులు విద్యుత్ శాఖ అధికారిపై చర్చి నిర్మాణానికి ప్రత్యేకంగా ఇంత చొరవ చూపడంలో ఆంతర్యం ఏమిటని గ్రామస్థులు పలు అనుమానాలు వ్యక్తం చేశారు.

2023 క్యాలెండర్ ఆవిష్కరణ



నవతెలంగాణ-కంఠేశ్వర్

స్థానిక మారుతినగర్‌లోని స్నేహ సొసైటీ ఫర్ రూరల్ రీకన్‌స్ట్రక్షన్ మానసిక వికలాంగుల పాఠశాలలో స్నేహ సొసైటీ ఫర్ రూరల్ రీకన్ స్ట్రక్షన్ క్యాలెండర్ 2023 గురువారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా సంక్షేమ ఆధికారి సుధారాణి పాల్గొని క్యాలెండర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దివ్యాంగ బాలలు మంచిగా చదువుకొని వృద్ధిలోకి రావాలని ప్రతి సంవత్సరం కాలమని ఆవిష్కరిస్తున్న స్నేహ సొసైటీ వారిని అభినందించారు. ఈ కార్యక్రమానికి గౌరవ అతిథులుగా స్నేహసొసైటి కార్యవర్గ సభ్యులు యస్. సిద్దయ్య కార్యదర్శి, దయానంద్ సంయుక్త కార్యదర్శి, సుధాకర్, కార్యవర్గ సభ్యుడు, యస్. జ్యోతి ప్రిన్సిపల్, పి. రాజేశ్వరి వైస్ ప్రిన్సిపల్, మునసిక వికలాంగుల పాఠశాల సిబ్బంది, విద్యార్థులు, అంధుల పాఠశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గోన్నారు.

ఏసీడీ ఛార్జీలను ఉపసంహరించుకోవాలి

- సీపీఐఎంఎల్ న్యూడెమోక్రసీ

నవతెలంగాణ-ఆర్మూర్

రాష్ట్ర ప్రభుత్వం అడ్వాన్స్ కంజక్షన్ డిపాజిట్ (ఎసిడి) పేరుతో (వినియోగదారులపై) ప్రజలపై అదనపు చార్జీలను వసూలు చేయడాన్ని వెంటనే ఉపసంహరించుకోవాలని సీపీఐఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా సహాయ కార్యదర్శి దాసు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పట్టణంలోని డీఈ కార్యాలయం వద్ద గురువారం నిరసన ప్రదర్శన నిర్వహించి అనంతరం డిఈకి వినతి పత్రాన్ని ఇచ్చారు. ఈ సందర్భంగా దాసు మాట్లాడుతూ.. తెలంగాణ ధనిక రాష్ట్రం అంటూ ప్రజలపై భారం వేయడం భావ్యం కాదని అన్నారు. వ్యవసాయ రంగానికి 24 గంటలు ఉచిత కరెంటు ఇస్తున్నామని ప్రచారం చేస్తున్న కేసీఆర్ ప్రభుత్వం కోతలతో ఏడు గంటలు కరెంటు ఇస్తూ రైతుల్ని ఇబ్బందుల గురి చేయడం వాస్తవం కాదా.. అని ఆయన ప్రశ్నించారు. విద్యుత్ సంస్థలకు బకాయిలు చెల్లించకపోగా ఏసీడి పేరుతో వసూలు చేయడం దుర్మార్గమని ఆయన అన్నారు. ఏసీడీ ఛార్జీలు ఉపసంహరించుకోకపోతే ప్రజల ఆగ్రహానికి గురికాక తప్పదని తెలిపారు. కార్యక్రమంలో సబ్ డివిజన్ కార్యదర్శి బి. సూర్య శివాజీ, డివిజన్ నాయకులు వి బాలయ్య, ఐఎఫ్టియు నాయకులు ఎం పోశెట్టి, చిట్టిబాబు, ఎస్ శ్రీనివాస్, శివకుమార్ పాషా బాయ్ పి వై ఎల్ మండల కమిటీ అధ్యక్షులు యస్ .వెంకటేష్, పీడీఎస్‌యూ జిల్లా ఉపాధ్యక్షులు ప్రిన్స్ నాయకులు నదీమ్, శ్రీశాంత్‌చ తదితరులు పాల్గొన్నారు.



డీఈ కార్యాలయం ఎదుట నిరసన తెలుపుతున్న నాయకులు